

జగన్ హయాంలో భూములు దోచుకున్నారు


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక




గద్వాల మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి భారీ మెజారిటీ తెచ్చిపెట్టాలి


ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్  సంపుటి : 03  సంచిక : 3423  ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య  పేజిలు : 08,  గురువారం 29-01-2026  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## బంగ్లాదేశ్ - చైనా మధ్య కీలక ఒప్పందం

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అనేక దేశాలు ఆధునిక ఆయుధ వ్యవస్థలు, నిఘా సాంకేతికతలు, అంతర్జాతీయ సైనిక కూటముల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.



ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అనేక దేశాలు ఆధునిక ఆయుధ వ్యవస్థలు, నిఘా సాంకేతికతలు, అంతర్జాతీయ సైనిక కూటముల్లో మిగతా 2లో

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న ఛార్టెడ్ ఫ్లైట్ ఘోర ప్రమాదానికి గురైంది.



మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న ఛార్టెడ్ ఫ్లైట్ ఘోర ప్రమాదానికి గురైంది. బారామతిలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తుండగా ఫ్లైట్ కూలిపోవడంతో భారీ మంటలు మిగతా 2లో

## ట్రంప్ కే ఇష్టం లేదు!

వాన్స్, నవారోకు కూడా

భారత్‌తో ఒప్పందంపై రిపబ్లికన్ సెనేటర్ క్రుజ్ వ్యాఖ్యలు

వెలుగులోకి ప్రైవేట్ సంభాషణల టేప్



వాషింగ్టన్: భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కే ఇష్టం లేదంటూ టెక్సాస్ సెనేటర్ టెడ్ క్రుజ్ బాంబు పేల్చారు. మిగతా 2లో

## ల్యాండ్ టైటిలింగ్ అత్యంత దుర్మార్గమైన చట్టం



- ధర్మాన ప్రసాదరావు కేంద్రానికి లేఖ రాయడం సిగ్గు చేటు: సోమిరెడ్డి
- 'వైసీపీ హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత దుర్మార్గమైన చట్టం.
- దీని ద్వారా సామాన్య ప్రజల ఆస్తి హక్కులను జగన్‌రెడ్డి లాక్కునే ప్రయత్నం చేశారు' అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు

'వైసీపీ హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత దుర్మార్గమైన చట్టం. దీని ద్వారా సామాన్య ప్రజల ఆస్తి హక్కులను జగన్‌రెడ్డి లాక్కునే ప్రయత్నం చేశారు' అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా 2లో

## 35 ఎజెండా అంశాలకు
# కేబినెట్ ఆమోదం

- ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు వేదికైంది.
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా మొత్తం 35 అజెండా అంశాలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
- వైద్య రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుడుతూ, పిడుగురాళ్ల వైద్య కళాశాలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- ఈ నిర్ణయంతో ఈ ప్రాంతంలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.
- రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో భూ కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రివర్గం విస్తృతంగా చర్చించింది
- మహారాష్ట్రలోని బారామతి వద్ద ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురైంది.
- ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో పాటు ఆయనతో ప్రయాణిస్తున్నవారు మరణించారు. ఈ ఘటన పట్ల రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోంమంత్రి సహా ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు ఇతర మంత్రులు సంతాపాన్ని ప్రకటించారు.
- శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ చేయాలని, అలాగే పలమనేరులో లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.
- క్రీడాకారులను ప్రోత్సహించే క్రమంలో అర్జున్ అవార్డు గ్రహీత, అథ్లెట్ జ్యోతి యర్రాజికి విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలాన్ని ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది.

**అజిత్ పవార్ మృతిపై ఏపీ కేబినెట్ సంతాపం**

**మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి**

**వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది.**



**టీటీడీలో పోస్టుల అప్‌గ్రేడేషన్, పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి దోహదపడనున్నాయి.**

ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్?స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. మిగతా 2లో

## వేలల్లో ఉన్న ధరలు లక్షల్లోకి చేరుకున్నాయి.



- విశాఖలో భూ దోపిడీ... బాలకృష్ణ అల్లుడి వర్సిటీపై బొత్స సంచలన ఆరోపణలు
- విశాఖలో భూములవిలువ విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. అయితే అటు ప్రభుత్వం సైతం ఈ ఉక్కు నగరాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తోంది.
- ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది.

విశాఖలో భూములవిలువ విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. అయితే అటు ప్రభుత్వం సైతం ఈ ఉక్కు నగరాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు మిగతా 2లో

## సామర్లకోట - ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలి

**అజిత్ పవార్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం..**

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ భేటీ.. కీలక అంశాలపై చర్చ

డ్రగ్స్ నియంత్రణపై కఠిన చట్టం: జనసేన

ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు.

ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ తో పవన్ సమావేశమయ్యారు.



ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ తో పవన్ సమావేశమయ్యారు. మిగతా 2లో

## ధాన్యం ఉత్పత్తుల్లో ప్రపంచంలో భారత్ నంబర్ వన్



- పార్లమెంట్ లో 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి.
- ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు, ప్రతిపక్షాల నేతలు ఈ సమావేశాలకు హాజరయ్యారు.
- పేదరికం నుంచి 25 కోట్లమందికి విముక్తి

పార్లమెంట్ లో 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు, మిగతా 2లో

## యువతకు అవకాశం
# ఇవ్వాల్సిన అవసరముంది

**పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు**

రాష్ట్ర అభివృద్ధికి కనీసం 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని సూచన

పార్టీ నేతలు అలక వీడి, ఐక్యంగా పనిచేయాలని పిలుపు

శిక్షణ తరగతుల్లో నిత్య విద్యార్థిలా వెనుక కూర్చుని పాఠాలు విన్న లోకేశ్

యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో వేడుకలు



టీడీపీ బలోపేతం అయ్యేందుకు పార్టీలో యువతకుఅవకాశం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. మిగతా 2లో

## విమానయాన రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది



- వెలుతురు సమస్యే ప్రమాదానికి కారణం : కేంద్రమంత్రి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ విమానయాన రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ విమానయాన రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం మిగతా 2లో

## వారి ద్వారానే రెండు ప్రభుత్వాల మధ్య
# తేడా చూపిస్తాం

- విద్య, వైద్య, వ్యవసాయ రంగాలు పతనం
- యథేచ్ఛగా అమలులో రెడ్‌బుక్ రాజ్యాంగం
- అడ్డగోలుగా అక్రమ కేసులు, అరెస్టుల పర్వం
- చంద్రబాబు అన్యాయమైన పాలనను ఎండగట్టాలి
- ఆ దిశలో కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి
- మన పాలన, చంద్రబాబు పాలన మధ్య తేడా చెప్పాలి
- దానిపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరిగేలా చూడాలి
- జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం
- క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలదే కీలక పాత్ర
- పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ వైయస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి సమావేశమయ్యారు
- ఏలూరు నియోజకవర్గంతో ఈ తరహా సమావేశాలు మొదలు కాగా, రెండో సమావేశం భీమవరం నియోజకవర్గ కార్యకర్తలతో జరిగింది.
- మనమంతా చూస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం వచ్చి దాదాపు రెండేళ్లు. ఫిబ్రవరి 11న మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు.

**'రాష్ట్రం ఒక జంగిల్ రాజ్'**

**కూటమి ప్రభుత్వంలో ఆటవిక రాజ్యం**

**విచ్చలవిడితనం, హద్దులేని బరితెగింపులు నిత్యకృత్యం**

**అన్ని వ్యవస్థలూ దారుణంగా నిర్వీర్యం**

తాడేపల్లి:పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ వైయస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి మిగతా 2లో

అన్ని హామీలు అమలు చేశాం. ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూశాం.విపరీతంగా ప్రచారం చేశారు. చివరకు ఇంటింటికీ బాండ్లు కూడా పంపారు. దానిపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ సంతకాలు చేశారు.



## పేర్ని నానిపై మరో కేసు నమోదు



- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని(వెంకట్రామయ్య)పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు ఆపడం లేదు. తాజాగా ఆయనపై మరో కేసు నమోదు చేయించింది.
- చంద్రబాబు, పవన్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే అందుకు కారణమని పోలీసులు చెబుతున్నారు.

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని(వెంకట్రామయ్య)పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు ఆపడం లేదు. తాజాగా ఆయనపై మరో కేసు నమోదు చేయించింది. మిగతా 2లో

## సమ్మక్క సారక్క జాతరలో బోనమెత్తిన జోగిని శ్యామల...

### మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





**రంగారెడ్డి జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** అమీన్ పూర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.సమ్మక్క సారక్క జాతర పూజలలో పాల్గొని జోగిని శ్యామల ఆధ్వర్యంలో బోనం ఊరేగింపు మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నిర్వహించారు.అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని సమ్మక్క సారక్క జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జోగిని శ్యామల నేతృత్వంలో బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ప్రతిసారి బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అమీన్ పూర్ డివిజన్ ఆధ్వర్యంలో జాతర కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఇందులో జోగిని పూనకంతో బోనం ఎత్తుకొని అమీన్పూర్ పరిధిలోని సమ్మక్క సారక్క గద్దె ముందు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఇందులో పోతురాజుల విన్యాసాలు వేలాది మంది భక్తులను ఆకర్షితులను చేశారు. తుమ్మల పాండురంగారెడ్డి సమ్మక్క సారక్క ఆలయ సమీపంలో భక్తులకు మంచినీరుతో పాటు ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు

## గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు....

### జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ...



**భువనగిరి జనవరి 28. (అఖండభూమి న్యూస్):** పుస్తక పఠనం ద్వారా మనసుకు ఆరోగ్యకర వ్యాయామం దొరుకుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీచ్ మహల్ ప్రభుత్వ పాఠశాలలో మరో గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర గోడ ప్రజలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పినట్లు చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం మాత్రం కొనుక్కో అన్న సూక్తిని అందరు స్ఫూర్తిగా తీసుకొని పుస్తక నాని అలవాటు చేసుకోవాలని సూచించారు. బడి ఈడు పిల్లలకు ఇవ్వాల్సిన అత్యంత విలువైన బహుమతి ఒక మంచి పుస్తకమైనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. హైదరాబాదు నుండి అమరావతి మరో గ్రంథాలయ ఉద్యమ బస్తీ యాత్ర నిర్వాహకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో పాఠశాలలు, కళాశాలలో గ్రంథాలయాలను బలోపేతం చేయాలని కోరారు. గ్రంథాలయ నిర్వాహకులను నియమించి, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యార్థులతో ప్రతిరోజు ఒక తరగతి (పిరియడు) పుస్తకాలు చదివించే ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల విద్యాశాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి, తెలంగాణ సాహితీ సంస్థ జిల్లా అధ్యక్షులు జిట్ట భాస్కర్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, బీచ్ మహల్లా ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహ రెడ్డి, వెంకన్న, సుదర్శన్ రెడ్డి, అలివేలు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు...




## జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ఆసిఫాబాద్ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ పట్టణంలోని టీటీడబ్ల్యుఆర్ జూనియర్ కళాశాల (టీ టీ డబ్ల్యు ఆర్ జే సి ) లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు విద్యార్థులకు ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఉద్దేశించి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని ప్రేరణాత్మక తరగతులు, సమయ నిర్వహణ (టైమ్ మేనేజ్?మెంట్) ప్రాధాన్యతను వివరించారు.అలాగే గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని, అపరిచితుల నుండి వచ్చే సందేశాలకు స్పందించకూడదని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా, ఇన్?స్టాగ్రామ్ వంటి మాధ్యమాలకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్ అధిక వినియోగం వల్ల పిల్లలపై పడే దుష్ప్రభావాలను వివరించారు. సోషల్ మీడియా వల్ల కలిగే మానసిక ఒత్తిడి, చదువుపై ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, షీ టీం సిబ్బంది మఫ్టీలో తిరుగుతూ బాలికలను వేధింపులకు గురి చేసే వారిపై నిఘా ఉంచుతారని తెలిపారు. బాలికలను వేధించే వారిపట్ల పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. షీ టీం సభ్యులు ఎవరికీ తెలియకుండా మఫ్టీలో తిరుగుతుంటారని, వేధింపులకు గురిచేసే వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే ఆసిఫాబాద్ షీ టీం ఫోన్ నంబర్ 8712670564 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెడ్ మాస్టర్ స్రవంతి, షీ టీం సిబ్బంది స్వప్న, రజని తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ లో 2ఖ వాకథాన్



**మహబూబ్ నగర్, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మహబూబ్?నగర్ ట్రాన్స్?పోర్ట్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం 2 కిలోమీటర్ల వాకథాన్?ను ఘనంగా నిర్వహించారు. పాలమూర్ యూనివర్సిటీ నుంచి వన్?టౌన్ పోలీస్ స్టేషన్ వరకు ఈ వాకథాన్ కొనసాగింది. ఈ కార్యక్రమానికి పాలమూర్ యూనివర్సిటీ వైస్? ఛాన్సలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని సామాజిక బాధ్యత. యువత రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండి, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు" అని తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం పోలీస్ శాఖ తరపున అదనపు ఎస్పీ ఎన్?బి రత్నం మాట్లాడుతూ, రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్?బెల్ట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ఈ 2ఖ వాకథాన్ ను మహబూబ్?నగర్ జిల్లా ట్రాన్స్?పోర్ట్ అధికారి రఘు కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహనను చాటుకున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు

### నలుగురికి జరిమానా, ఒకరికి జైలు శిక్ష



**మహబూబ్ నగర్. జనవరి 28. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్?నగర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులు పట్టుబడ్డారు. ఈ కేసులకు సంబంధించి బుధవారం సెకండ్ క్లాస్ కోర్టు జడ్జి ఆర్.శశిధర్ ముందు ఐదుగురు వాహనదారులను హాజరుపరచగా, నలుగురికి రూ.1,000/- చొప్పున జరిమానా విధించగా, ఒక వాహనదారుడికి మూడు రోజుల జైలు శిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్?పై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం..






**హైదరాబాద్ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య స్పష్టం చేశారు.మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని పెండింగులోనే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండేళ్లలోనే చేసి చూపించిందన్నారు, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం,తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు.తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మది ప్రజా ప్రభుత్వమన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని,వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను,ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం.ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం మన ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని, ఉన్నత విద్య అభ్యసించే వారికి 5% రిజర్వేషన్ అందిస్తుందని, గవర్నమెంట్ ఆర్డర్ 34 ద్వారా దివ్యాంగ ఉద్యోగస్థులకు ఎక్కడ ఉద్యోగం చేస్తే అక్కడే ప్రమోషన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిందని, 100 కోట్లు బడ్జెట్ కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు మంజూరు చేసిందని ఉప ముఖ్యమంత్రి సహాయ సహకారాలు చాలా ఉన్నాయని కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుకు రావాలని వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని వేల్పుల విజేత పేర్కొన్నారు. గ్రామ గ్రామాల్లో దివ్యాంగులను గుర్తించి ప్రభుత్వం మంజూరు చేసే పథకాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్. పి. శ్రీజ, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, స్థానిక సీడీపీఓ బాల త్రిపుర సుందరి, డి డబ్ల్యు ఓ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను, హక్కులను, స్వేచ్ఛను, సౌకర్యాలను లేకుండా చేయడమే మోడీ ప్రభుత్వ లక్ష్యం



ప్రభుత్వ విధానాలను ఎదిరించకుంటే కార్మికులకు బ్రతుకు లేదు....

ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్....



**ఖమ్మం జనవరి 28. (అఖండభూమి న్యూస్):** దేశంలోని 40 కోట్ల మందికి పైగా ఉన్న కార్మిక వర్గంపై ద్వేషంతో ఉన్న బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఉందని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ ఆరోపించారు. బుధవారం నాడు ఖమ్మం లో జరిగిన కార్మిక సంఘాల ఉమ్మడి సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను, స్వేచ్ఛను, సౌకర్యాలను తొక్కి పెట్టడమే లక్ష్యంగా ఎన్డీఏ పాలన కొనసాగుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న సబండ వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించకుంటే కార్మిక వర్గానికి బతుకు లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్మిక వర్గానికి అత్యంత నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ల అమలును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఏమి సాధించ పెట్టకపోగా ప్రజలు, రైతులు, కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను, సౌకర్యాలను, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవించే ప్రజలకు ఉపాధి అవకాశాలను దూరం చేసేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రపంచంలో అబద్దాలకోరులో మోడీ ముందంజలో ఉంటారని చలోక్తులు విసిరారు. వికసిత భారత్, స్వచ్ఛభారత్, బేటీ బచావో, బేటీ పడావో, ఆత్మ నిర్బర్ భారత్ అంటూ ఆకర్షణీయమైన పేర్లతో ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న అన్ని వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఫిబ్రవరి 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కే సుభాని, ఏఐటియుసి నాయకులు సింధు నరసింహారావు, రామాంజనేయులు, సిఐటియు రాష్ట్ర నాయకులు కళ్యాణ వెంకటేశ్వర్లు, టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గౌని మోహన్ రావు, గువులోతు పటేల్, మాధవరావు, సైదారావు, షబ్బీర్, విజయ్, ఐఎన్టీయూసీ నాయకులు నరాల నరేష్, టి యు సి ఐ నాయకులు విష్ణువర్ధన్, జింక శ్రీనివాస్, జి రామయ్య, కొయ్యల శ్రీను, లాల్మియా, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు......

# ప్రాథమిక విద్య బలోపేతానికి దిశానిర్దేశం

### గండీడ్ లో మొదటి రోజు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ఘన విజయం

**గండీడ్. జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మొదటి రోజు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశంలో ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్.ఎల్.ఎస్) కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయడంపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మూడో తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ఎఫ్.ఎల్.ఎస్ పరీక్షలకు ముందుగానే సమగ్ర ప్రణాళికతో సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభ్యాస లోటును గుర్తించి, నాణ్యమైన బోధన ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. పాఠశాలల వారీగా నిర్వహించిన మిడ్?లైన్ టెస్ట్ అసెస్మెంట్ ఫలితాలపై సమీక్ష చేపట్టారు. ప్రతి పాఠశాల ఫలితాలను విశ్లేషించి, విద్యార్థుల ప్రతిభను పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అలాగే ఎఫ్.ఎల్.ఎస్ మాక్ టెస్ట్ ఫలితాలపై ప్రతి పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు మాట్లాడి, తమ అనుభవాలు మరియు అభిప్రాయాలను వెల్లడించారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆపార్ ఐడి నమోదు చేయించాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, సల్కర్?పేట్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఆర్.పి.లు మహిపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, కుర్మయ్య, కృష్ణారెడ్డి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సేవియా, కిషన్, లక్ష్మణ్, శ్రీనివాస్, అంగడి అరుణదేవి, మంజుల, భారతి పాల్గొన్నారు. అదేవిధంగా పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టి.జి.యు.ఎస్ మండల అధ్యక్షులు రవీందర్, సి.పి.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.



## గట్టుప్పల్ తహసీల్దార్ కు ఉత్తమ సేవ అవార్డు...!

**ప్రతినిధి భీమనపల్లి లింగస్వామి గట్టుప్పల్ మండలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** మండలం తహశీల్దార్ రాములుకు మండలంలో ఉత్తమ సేవలు అందించినం దుకు గాను ఉత్తమ సేవ అవార్డు లభించింది. సోమ వారం రిపబ్లిక్ డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అవార్డును అందజేశారు. ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన,భూసమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేసినందుకు గాను అవార్డును ప్రదానం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తహశీల్దార్ రాములు మాట్లాడుతూ ప్రజల సహకారం, సహచర అధికారుల మద్దతుతోనే ఈ గుర్తింపు సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూ డా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు..

## కొండాపురం గ్రామానికి మానవతా చేయూత--దుబ్బక వెంకన్న కు ప్రతి నెల రూ.25,000 ఆర్థిక సహాయం...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** మన ప్రియతమ నాయకులు, మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు..కొండాపురం గ్రామ సర్పంచ్? గిరి కరుణాకర్ గౌడ్ విజ్ఞప్తి మేరకు,గ్రామానికి చెందిన దుబ్బక వెంకన్న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతి నెల రూ.25,000/- ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రకటించారు..ఆర్థిక ఇబ్బందులతో పాటు ఆరోగ్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న దుబ్బక వెంకన్న గారి పరిస్థితిని సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన మానవతా దృక్పథంతో ఈ సహాయాన్ని మంజూరు చేయడం విశేషం. ఈ నెలవారీ ఆర్థిక సహాయం దుబ్బక వెంకన్న కుటుంబానికి పెద్ద భరోసాగా మారనుంది..ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కొండాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ పరీక్షలలో హయత్ నగర్ విద్యార్థుల ప్రభంజనం...!



**హయత్ నగర్ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మ్యాథమేటికల్ ఒలింపియాడ్స్ (నిర్వహించగా హయత్?నగర్ విద్యార్థుల ప్రభంజనం)హయత్?నగర్ పాఠశాలలో నిర్వహించిన(ఐ.ఎస్.ఎమ్.ఓ) ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మ్యాథమేటికల్ ఒలింపియాడ్స్ పరీక్షలలో ఈ-ఛాంప్స్ విభాగంలో విద్యార్థులు తమ ప్రతిభను సత్తా చాటారు, పాఠశాలలో నిర్వహించే పరీక్షలలో కాకుండా ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ సబ్జెక్టులపై అవగాహన పెంచడానికి నిర్వహించబడతాయి, విద్యార్థులు పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడతాయి. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులు మొదటి స్థానంలో ముందుంటారు. ఈ క్రమంలో పరీక్షలలో నారాయణ- ఆల్ ఇండియా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ర్యాంకులు సాధించారు,ఆల్ ఇండియా 5 వ ర్యాంకు అద్విత రెడ్డి స్టేట్ 2 వ ర్యాంకు, గోకుల అద్విత రెడ్డి ఆల్ ఇండియా 7 వ ర్యాంకు స్టేట్ 4 వ ర్యాంకు ,సయ్యాద్ అనాస్ ఆల్ ఇండియా 9 వ ర్యాంకు స్టేట్ 5 వ ర్యాంకు, మంగ అనన్య మరియు ఆల్ ఇండియా 10వ ర్యాంకు స్టేట్ 6వ ర్యాంకు, కనకబండి మిన్వి యాదవ్ ఇలా నారాయణ- ఆల్ ఇండియా మరియు రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల యజమాన్యం పై హర్షం వ్యక్తము చేసారు, నారాయణ విద్యాసంస్థల డిజి.యం గోపాల్ రెడ్డి, ఎ.జి.యం రవీంద్రబాబు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయుల గురించి ఎ. ఓ. చంద్రశేఖర్ మట్లాడుతు. విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహించే దిశగా ఉండాలని పేర్కొన్నారు.

## ఘనంగా కన్యాక పరమేశ్వరి ప్రథమ వార్షికోత్సవం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని స్థానిక నగరేశ్వర దేవాలయం లోని ప్రతిష్టించిన శ్రీ కన్యక పరమేశ్వరి ప్రథమ వార్షికోత్సవం ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్ తెలిపారు. ఉదయం స్థానిక మార్కండేయ మందిర్ నుండి ఆర్యవైశ్యులు సతీ సమేతంగా ఊరేగింపు, పుణ్యవచనం, గణపతి పూజ, హోమం తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి భక్తుల సందడితో కిటకిటలాడింది. ఆలయం కు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయం కు ధ్వజస్తంభం, ఇత్తడి తొడుగు నిర్మాణం కు మాసానిపల్లి చంద్రకళ పెరమండ్లు సుమారు రెండు లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. వారి దంపతులను ఆలయ కమిటీ వారు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జరుగుతున్న మద్దతు




**ఆలేరు జనవరి 28.(అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న సబ్బండ వర్గాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు రోజురోజుకు అన్ని వర్గాల ప్రజల నుండి మద్దతు పెరుగుతుంది. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఈ సమ్మెకు మద్దతు పరుకుతూ కార్మిక హక్కులను హరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తుతున్నారు. కార్మికుల కనీసం హక్కులను సైతం భరించి వేస్తూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వెంటనే తన విధానాలను మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు....

## నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి...

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాదారు. కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపాలిటీ లోని 7, 8, 27 వార్డుల్లో సిపిఎం పోటీ చేస్తుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ఓటు వేసిన వారికి ముఖం కూడా చూపించకుండా తమ స్వలాభాల కోసం వ్యాపారాలు, కబ్జాలు, సెటిల్మెంట్ ల కోసం తిరిగే నాయకులకు ఓటు వేయవద్దని అన్నారు. ప్రజల కోసం కొట్లాడుతూ తప్పుడు కేసులు మీదేసుకొని లాఠీచార్జీలు, దెబ్బలు తిని జైలు కెళ్ళి తిరిగి మళ్లీ ప్రజల కోసం కొట్లాడుతున్న సిపిఎం అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని మీ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ , మోతిరామ్ నాయక్ ,కొత్త నరసింహులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, వృద్ధులకు న్యాయ హక్కులపై అవగాహన కల్పించిన డీఎల్ఎస్ఏ






**మహబూబ్?నగర్, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ), మహబూబ్?నగర్ ఆధ్వర్యంలో విస్తృత న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మహబూబ్?నగర్ జిల్లా కోటకదిర గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించగా, డీఎల్ఎస్ఏ కార్యదర్శి డి. ఇందిరా విద్యార్థులకు చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు తమ ప్రాథమిక న్యాయ హక్కులు, బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, మానవ అక్రమ రవాణా నిరోధక చట్టాలు, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై తెలుసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. అలాగే లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందే ఉచిత న్యాయ సహాయం పొందే విధానం గురించి వివరించి, అవసరమైన సందర్భాల్లో ఈ సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉంటే విద్యార్థులు తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొనే శక్తి పొందుతారని ఆమె పేర్కొన్నారు. అనంతరం డీఎల్ఎస్ఏ బృందం ఓబులైపల్లి ఓల్డ్ ఏజ్ హోమ్?ను సందర్శించి న్యాయ అవగాహన క్యాంపు నిర్వహించింది. ఈ క్యాంపులో అక్కడ నివసిస్తున్న సీనియర్ సిటిజన్లకు సీనియర్ సిటిజెన్స్ యాక్ట్, వృద్ధుల హక్కులు, చట్టపరమైన రక్షణ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్లు, విద్యార్థులు మరియు వృద్ధులు పాల్గొని న్యాయ అవగాహనపై ఆసక్తి వ్యక్తం చేశారు.

## కౌన్సిలర్ కార్యాలయం ప్రారంభించిన క్యామ...



**జనగామ జనవరి 28. (అఖండభూమి న్యూస్):** జనగామ మున్సిపల్ కేంద్రంలోని 26వ వార్డు అభ్యర్థి సెవెల్లి మధు నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని బుధవారం నాడు భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి, ఓట్లు అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్?లో ఏర్పాటు చేయగా, అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్?లో ఏర్పాటు చేయగా, అక్కడ 16 నుండి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మూడవ నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్ లో ఏర్పాటు చేసి, అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ వాచ్ లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఐపీఎస్ జెడి లక్ష్మీనారాయణ సతీమణిని మోసం చేసిన నెరజాల అరెస్టు...

ట్రేడింగ్ పై అవగాహన లేక భర్త సహాయం తీసుకొని 2,58 పోగొట్టుకున్న ఊర్మిళ...



**ఆలేరు జనవరి 28 (అఖండభూమి న్యూస్):** గత ఏడాది నవంబర్ నెలలో మాజీ ఐపీఎస్ అధికారి, జేడీ లక్ష్మీనారాయణ సతీమణి ఊర్మిళా హక్కు వాట్సప్ సామాజిక మాధ్యమం ద్వారా స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ఒక లింకు వచ్చింది. తమ సంస్థలో పెట్టుబడులు పెడితే 500 రెట్లు ఆదాయం అధికంగా వస్తుందని నెరగల్లు ఆమెకు ఆశ చూపారు. ఆమెకు ట్రేడింగ్పై అవగాహన లేకపోవడంతో భర్త జెడి లక్ష్మీనారాయణ సహాయం తీసుకుంది. డిసెంబర్ 24 నుండి జనవరి 5 వరకు 19 విడతలుగా 2.5 8 కోట్లు రెండు కోట్ల రూపాయల పెట్టుబడి ఆమె పెట్టింది. రెండు కోట్ల రూపాయల లాభం వచ్చినట్లుగా నమ్మించిన సైబర్ నెరగల్లు ఆమెను నమ్మించారు. విత్ డ్రా చేసుకోవాలంటే మరికొంత సొమ్ము చెల్లించాలని చెప్పడంతో ఆమె మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేరానికి పాల్పడ్డ బీహార్, శివ బెంగాల్ రాష్ట్ర వచ్చింది నలుగురు సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి విచారణ చేపట్టా....

## విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



**ముంబయి జనవరి 28.(అఖండభూమి న్యూస్):** విమాన ప్రమాదంలో బుధవారం నాడు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ (66) కన్ను మూశారు. ఈ ప్రమాదంలో ఆయనతో పాటు మరో ముగ్గురు మరణించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బారామతి సభ కోసం వెళ్తున్న ఆయన ఫ్లైట్ ల్యాండ్ అవుతున్న సమయంలో కూలిపోయిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన పవార్ సహా పలువురిని హాస్పిటల్ కు తరలించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయింది.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న చాయ్ హోటళ్లు

చాయ్ కొట్టులపై అధికారుల పర్యవేక్షణ లోపం..

ప్రజల ఆరోగ్యానికి శాపశీ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 28 (అఖండ భూమి న్యూస్);** పలు జిల్లాలో కెమికల్స్ తో చాయ్ దుకాణాలను నిర్వర్తిస్తున్నారు. వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు బెల్లం చాయ్ కి బానిసలుగా మారారు. అయితే బెల్లం చాయిలో కెమికల్ వాడి చాయి నిర్వాహకులు ప్రజలను ఆకర్షణకు గురి చేస్తున్నారని పలువురు మేధావులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. బెల్లం చాయి తయారు చేయాలంటే పట్టిక బెల్లము పాలతో తయారు చేసినది ఆరోగ్యానికి మంచిది. కానీ నిర్వాహకులు పటిక బెల్లము పాలు కొనుగోలు చేయాలంటే అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టాలి ఆ పెట్టుబడికి చాయ్ ధరకు నిర్వాహకులకు నష్టమే కలుగుతుంది తప్ప లాభమేమి ఉండదని లాభం లేకుండా ఎవరు కూడా ఈ వ్యాపారం చేయలేరని అందుకే చాయ్ హోటల్ నిర్వాహకులు కెమికల్ కలిగిన బెల్లాన్ని పాల పౌడర్ ను పర్యవేక్షణ కొరకు ఎవరైనా వస్తే చూపించుకోవడానికి కొద్దిపాటి డైరీ పాల ప్యాకెట్లను కొనుగోలు చేసి కొట్టు నిర్వహిస్తున్నారని నిర్వాహకులకు లాభార్జన తప్ప ప్రజల ఆరోగ్యం ముఖ్యం కాదని మండలానికి చెందిన వారు ఆరోపిస్తున్నారు. ప్రజల కొరకు హోటల్స్ ను నడిపించేవారు ఇలాంటి ఆకర్షితమైన హోటల్స్ ను నడపరని ఇలాంటి వాటిపై అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజల ఆరోగ్యానికి శాపంగా చాయ్ హోటల్స్ మారాయని చాయ్ రుచికరంగా రావడానికి కెమికల్స్ తప్పనిసరిగా వాడుతున్నారని స్వచ్ఛమైన చాయ్ కి రుచి ఉండదని మండలం లో ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో ఏ దండనైనా మూడు పూలు ఆరు కాయలుగా మారాయని అది ప్రజల ఇబ్బంధులకు దారితీస్తుందని ప్రతి దానిపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ఇకనైనా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తే బాగుంటుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రోటరీ క్లబ్ సహకారంతో భూ పోరాట కేంద్రంలో వెలుగులు.





**రంగారెడ్డి జనవరి 28 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ మావెరిక్స్ వారి సహకారంతో అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని కుంట్లూరు రావి నారాయణరెడ్డి ఫెజ్ 3 భూపోరాట కేంద్రంలో వెలుగులు విరజిమ్ముతున్నావి. హైదరాబాదుకు కూతవేటు దూరంలో గత నాలుగేళ్లుగా దాదాపు 8 వేల కుటుంబాలు చిమ్మ చీకట్లో జీవనం సాగిస్తున్నారు.అనేక మంది పిల్లలు ఆ చీకట్లోనే తమ చదువులను సైతం కొనసాగిస్తున్నారు.విషయం తెలుసుకొని రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ మేవరిక్స్ వారు దాతల సహకారంతో భూ పోరాట కేంద్రంలో ఏర్పాటు చేయటానికి 152 సోలార్ లైట్లని అందించారు.భూ పోరాట కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ లైట్లని మరియు భూ పోరాట కేంద్రాన్ని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. రాంప్రసాద్ కార్పొరేట్ సామాజిక బాధ్యత విరాళ దాత రవి ప్రసాద్ , మేనేజింగ్ డైరెక్టర్ ఆటోమోటివ్ రోబోటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సంస్థ అధ్యక్షులు సురేష్ బాబు,కార్యదర్శి మాధవి,మాజీ అధ్యక్షులు వనశ్రీ,సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అజయ్ కుమార్ మరియు రష్మీ, హోషంగ్ పటేల్ టెక్ సెంటర్ సభ్యులు డా. పి. సుబ్బారావు,డా. శ్రీనివాస్ రావు బృందం బుధవారం పరిశీలించారు.కొన్ని వేల మంది నిరుపేద ప్రజలు కనీస సదుపాయాలు లేకుండా ఇన్నేళ్లుగా కారు చీకట్లో జీవనం గడపటం మరియు అనేక మంది పాఠశాల విద్య నుండి మొదలు ఉన్నత స్థాయి విద్యను అభ్యసించే వాళ్ళు ఈ గుడిసెల్లో నివసించటం చూసి ఆశ్చర్యపోయారు.తమ సంస్థ నుండి అందించిన సోలార్ లైట్ల వెలుతురులో స్కూల్ పిల్లలు చదువుకోవటం మరియు ఆడుకోవటం చూసి వాళ్ళు సంతోష పడ్డారు.ఇలాంటి పేద ప్రజల కోసం భవిష్యత్తులో కూడా అనేక సహాయ సహకారాలు అందించటానికి తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీ కమిటీ అధ్యక్షులు అందోజు రవీంద్ర చారీ మరియు సభ్యులు ముత్యాల యాదిరెడ్డి గార్లు మాట్లాడుతూ మానవతా దృక్పతంతో నీరుపేద ప్రజల పట్ల ప్రేమతో భూ పోరాట కేంద్రం గుడిసెల్లో వెలుగులు నింపిన రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ మావెరిక్స్ వారికి విరాళ దాతలకు శాలువాలు కప్పి సన్మానించి పేద ప్రజలందరి తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్,సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా,నాయకులు ప్రసాద్,అరుణ,నవనీత,సైదులు ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ అభ్యర్థి యాదగిరిని భారీ మెజార్టీతో గెలిపించాలి




సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు పిలుపు...





**భూదాన్ పోచంపల్లి జనవరి 28. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజా ఉద్యమాలలో, పోరాటాలలో ముందుండి పనిచేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు వడ్డేపల్లి యాదగిరిని ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ప్రజలను కోరారు. బుధవారం నాడు భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో జరిగిన సిపిఎం పార్టీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ గా భూదాన్ పోచంపల్లి ఏర్పడిన నాటి ఆరు సంవత్సరాల నుండి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం సీపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. పట్టణంలో మురుగు కాలువల నిర్మాణం, విద్యుత్ విధి పాలు, రోడ్ల సౌకర్యం కోసం మున్సిపల్ కార్యాలయం ముందు అనేక పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. పట్టణంలో పెద్ద చెరువు మట్టి విక్రయించొద్దని ఉద్యమాలు నడిపి ప్రజల పక్షాన సిపిఎం పార్టీ ఉద్యమాలు నడిపి, ప్రజల పక్షాన నిలబడిందని తెలిపారు. పట్టణంలోని చేనేత, భవన నిర్మాణ, మున్సిపల్ కార్మికులు, అసంఘటిత, సంఘటిత, హమాలీ కార్మికుల సమస్యల కోసం నిరంతరం సిపిఎం పార్టీ ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. పోరాటాల చరిత్ర కలిగిన సిపిఎం పార్టీ భవిష్యత్తులో భూదాన్ పోచంపల్లి పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడానికి మున్సిపల్ సమావేశాలలో ప్రజల వానిని వినిపించేందుకు నాలుగో వార్డ్ నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న యాదగిరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ నాయకులు బుగ్గ లక్ష్మయ్య, వార్డు ప్రజలు చంద్రకళ, అనసూయ, రామచంద్రం, బాలయ్య, రాజన్ బాబు, కుమార్, మంగమ్మ, యాదమ్మ, అండాలు, మంజుల, ఉషయ్య, రమేష్, వెంకటమ్మ, దానయ్య, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు జనవరి 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని బైరాన్ నగర్ మధిర గ్రామం అయిన రాజనగరంకు చెందిన సత్యం రాజు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరాజు, పార్టీ నాయకులు పవన్, సీతారామరాజు, కృష్ణంరాజు, నాగరాజు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం




**యర్రగొండపాలెం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మార్కాపురం జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఆర్అండ్ బి మార్కాపురం జిల్లా అధ్యక్షులు మండ్ల వెంకటసుబ్బయ్య,యర్రగొండపాలెం తహసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ తుడిమెళ్ళ ఏసు రత్నం,యర్రగొండపాలెం వీఆర్ఏ కొర్రపోలు బుజ్జిలు ఉత్తమ ఉద్యోగుల పురస్కార అవార్డును అందుకున్నారు. వారిని అభినందిస్తూ ఏపీజెఎసి రాష్ట్ర వర్క్ చార్జెడ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం ఏర్పాటు చేశారు.

## కార్యదర్శి నుండి అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా పదోన్నతి వై రమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా ఎంపీ పట్నం గ్రామంలో గ్రేడ్ 3 గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వై రమణ గ్రూప్-2 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి విజయవాడ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఏఎస్ఓ గా ఎంపిక అయ్యారు ప్రభుత్వ సేవలు ఉన్నత స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా నాతవరం ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ తో పాటు మండలంలో గల పలువురు పంచాయతీ కార్యదర్శులు వై రమణ కు అభినందనలు తెలియజేశారు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడం ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు కొనియాడారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వారు ఉండాలని పలువురు ఆకాంక్షించారు

## కోలాటం గ్రూపు సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన నందిపల్లి వెంకటరమణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మర్రిపాలెం గ్రామపంచాయతీ లో గల వెన్నెల పాలెం గ్రామానికి చెందిన అభి ఆంజనేయ కోలాటం గ్రూపునకు మర్రిపాలెం గ్రామానికి చెందిన శిరిడి సాయి కోలాటం గ్రూపునకు కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ కోలాటం గ్రూపునకు ఇటీవల సంక్రాంతి సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని ఉత్సాహంగా తమ ప్రదర్శనలు ఇచ్చినందుకు వారి ప్రతిభను గుర్తించి తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తన వంతు సహాయంగా ఒక్కొక్క గ్రూపునకు పదివేల రూపాయలు చొప్పున మూడు గ్రూపులకు 30 వేల రూపాయలు బహుమతిగా ఇచ్చి ఉన్నారు ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నుండి వచ్చిన కోలాటం గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 7, 8 న రాష్ట్రం గర్వించేలా కొండవీడు ఉత్సవాలు : ప్రత్తిపాటి

ఇకపై ఏటా జనవరి 18 నుంచి 23 వరకు చిలకలూరిపేటలో జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు.. ఫిబ్రవరి తొలి శని, ఆదివారాల్లో అంగరంగ వైభవంగా కొండవీడు ఉత్సవాలు : ప్రత్తిపాటి.

7వ తేదీ తొలిరోజు ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్...

ఫిబ్రవరి 10 నుంచి వేసవి ముగిసేవరకు కొండపై ప్రత్యేక టెంట్ లలో పర్యాటకుల రాత్రి బసకు ఏర్పాట్లు...

కొండవీడు వైభవం. చరిత్ర, గొప్పతనం తెలిపేలా ప్రత్యేక గీతావిష్కరణ.. 5 వ తేదీన ప్రత్యేక కర్టెన్ రైజర్..

కోటకు వచ్చే మార్గంలో చౌడవరం వద్ద రూ.220 కోట్ల అంచనా వ్యయంతో గతంలో చంద్రబాబు హయాంలో నిర్మించాలనుకున్న టన్నెల్ పనులు ఈ ఏడాది ప్రారంభమయయ్యేలా చూస్తాం..

కొండవీడు ఉత్సవాల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, వివిధ శాఖల అధికారులతో కలిసి కోటను పరిశీలించి అక్కడే సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి.

ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా

8వ తేదీన జబర్దస్త్ బృందంతో వినోద కార్యక్రమం.. గాయని గీతామాధురితో సంగీత విభావరి, విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు : కృతికా శుక్లా.





చిలకలూరిపేట జనవరి 28 (అఖండ భూమి న్యూస్): కొండవీడు ఉత్సవాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యత, విశిష్టత, వైభవాలను గత ప్రభుత్వం విస్మరించిందని, గతంలో చంద్రబాబునాయుడి ముఖ్యమంత్రిత్వంలో ఘనంగా ఉత్సవాలు జరిగాయని, మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఇకపై ప్రతి ఏటా ఉత్సవాల నిర్వహించబోతున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. కొండవీడు ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో మాజీమంత్రి ప్రత్తిపాటి, పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా బుధవారం చారిత్రక ప్రదేశంలోనే సమీక్ష నిర్వహించారు. కొండవీడును సందర్శించిన మాజీమంత్రి, జిల్లా కలెక్టర్ ఉత్సవాల ఏర్పాట్లు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఇరువురూ విలేకరులతో మాట్లాడారు.

**తొలిరోజు ఉత్సవాల ప్రత్యేక అతిథి పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్**

ఫిబ్రవరి 7,8 తేదీల్లో కొండవీడు హెరిటేజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని ప్రత్తిపాటి చెప్పారు. ఈ ఉత్సవాల తొలిరోజున ప్రత్యేక అతిథిగా రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ హాజరవుతారని చెప్పారు. అలానే రెండోరోజు మరో ఇద్దరు మంత్రులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని, వారి అంగీకారం కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. కేంద్రమంత్రి పెమ్మసానితో సంప్రదిస్తున్నామని, ఆయన కూడా వచ్చేలా చూస్తామన్నారు.

**కొండపై ప్రత్యేక టెంట్ లలో పర్యాటకుల రాత్రి బసకు ఏర్పాట్లు**

కొండవీడు కోట కేంద్రంగా శ్రీకృష్ణదేవరాయలు, రెడ్డిరాజులు పాలన సాగించారని, ఆనాటి ఘన కీర్తికి అద్దం పట్టేలా, నాటి చరిత్ర..వైభవం నేటి తరాలకు తెలిసేలా ఒక ప్రత్యేక గీతాన్ని రూపొందిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. తొలిరోజున ఆ గీతాన్ని విడుదల చేస్తామన్నారు. కొండవీడు కోటలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించి పురావస్తుశాఖ అనుమతులు లభించినందున కోటపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం, దర్గా, మసీదులకు మరమ్మతులు చేయించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి వేసవి ముగిసేవరకు రాత్రిళ్లు కూడా పర్యాటకులు కోటపై బసచేసేలా ప్రత్యేక టెంట్ లు ఏర్పాటు చేయబోతున్నామని, వారికి అవసరమైన వసతి, భోజన ఏర్పాట్లకోసం ప్రసిద్ధి చెందిన ఆహారతయారీ, సరఫరా కేంద్రాలను కూడా కోటపైనే ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**220 కోట్ల అంచనా వ్యయంతో టన్నెల్ నిర్మాణం...**

కొత్తపాలెంలోకి వెళ్లే పనిలేకుండా ఊరి బయట నుంచే కొండవీడుకోటకు చేరేలా మార్గాన్ని ఏర్పాటుచేశామని, అదే విధంగా చౌడవరం నుంచి కోటకు వచ్చే మార్గంలోని 5 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. ఈ టన్నెల్ రూ.220 కోట్ల అంచనావ్యయంతో నిర్మిస్తామని గతంలోనే చంద్రబాబు ప్రకటించారని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. టన్నెల్ పూర్తయితే, గుంటూరు నుంచి నేరుగా కోటకు వచ్చేవారికి దూరం తగ్గి, ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు.టన్నెల్ నిర్మాణాన్ని 2026లో పూర్తయ్యేలా చూడాలని గతంలో ముఖ్యమంత్రిని కలిసినప్పుడు తెలియచేయడం జరిగిందని, సీఎం కూడా సానుకూలంగా స్పందించారని ప్రత్తిపాటి వివరించారు. కోటను చారిత్రక, పర్యాటక కేంద్రంగానే కాకుండా, ప్రజల శుభకార్యాల నిర్వహణకు ఒక ప్రత్యేక కేంద్రంగా తీర్చిదిద్దే ఆలోచన చేస్తున్నట్టు చెప్పారు. సీఆర్డీఏ పరిధిలో ఉన్న ప్రఖ్యాత చారిత్రక, పర్యాటకప్రాంతమైన కొండవీడుకోటకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు, జాతీయ పర్యాటక, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమిప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయసహకారాలతో తనవంతు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చేయాల్సిన కృషి చేస్తున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**ప్రతి ఏటా ఫిబ్రవరి తొలి శని, ఆదివారాల్లో కొండవీడు ఉత్సవాలు**

ఇకపై ప్రతి ఏటా ఫిబ్రవరి తొలి శని, ఆదివారాలు కొండవీడు కోట ఉత్సవాలు నిర్వహిద్దామన్న జిల్లా కలెక్టర్ సూచనకు అంగీకరించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఇకపై ప్రతిఏటా జనవరి 18 (ఎన్టీఆర్ వర్ధంతి) నుంచి జనవరి 23 (లోకేశ్ జన్మదినం) వరకు చిలకలూరిపేటలో జాతీయస్థాయి ఎడ్లపందేలు క్రమం తప్పకుండా నిర్వహిస్తామని, అలానే ప్రతి ఏటా ఫిబ్రవరి తొలి శని, ఆదివారాలు రెండురోజులు కొండవీడు చారిత్రక ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. చారిత్రక ఉత్సవాలకు విద్యార్థినీ, విద్యార్థులు, యువత ఎక్కువగా వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని, లేజర్ షో, రోప్ రైడింగ్ హెలికాప్టర్ రైడ్, శాండ్ ఆర్ట్ వంటి ప్రజాకర్షక కార్యక్రమాలు ఉంటాయని ప్రత్తిపాటి చెప్పారు. అలానే కోటపై ప్రత్యేక జంతుప్రదర్శనశాల, సఫారీ రైడింగ్ ఏర్పాటు ఆలోచన చేస్తున్నామన్నారు.

**5వ తేదీన ఉత్సవాల ప్రాశస్త్యం తెలిసేలా ప్రత్యేక కర్టెన్ రైజర్.**

కొండవీడు ఉత్సవాల ప్రచార కార్యక్రమానికి సంబంధించిన కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 5న నిర్వహించనున్నామని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు కోటకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, కొండపై మూడుచెరువులు, దేవాలయాలు, మసీదు వంటి విశిష్ట ప్రదేశాలు ఉండటం దేశంలో ఎక్కడా లేదని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వ సహకారంతో ప్రతి ఏటా ఇకపై ఏటికేడు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. టీడీపీ హయాంలో కోటపై జరిగిన ఉత్సవాలు తప్ప, గత ప్రభుత్వంలో అక్కడ ఎలాంటి కార్యక్రమాలు జరగలేదన్నారు. గతంలో హిమాంశు శుక్లా ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు ఉత్సవాలు జరిగాయని, నేడు పల్నాడు జిల్లా కలెక్టర్ గా కృతికా శుక్లా ఆధ్వర్యంలో మరలా జరగడం విశేషమని, ఇద్దరూ సమర్థవంతమైన అధికారులని ప్రత్తిపాటి తెలిపారు. కొండవీడు ఉత్సవాల ప్రాధాన్యత, వైభవాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాలు, కూటమి పార్టీల సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

**యువత, విద్యార్థులు, మహిళలు మెచ్చేలా కొండవీడు ఉత్సవాల నిర్వహణ : జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

" మన జిల్లాలో కొండవీడు ఉత్సవాలు ఇప్పుడు మూడోసారి జరుగుతున్నాయి. ఉత్సవాల ఏర్పాట్లపై నేడు పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు. సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చించాము. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫిబ్రవరి 7వ తేదీన ఉదయం యోగాకార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభించనున్నాం. 7, 8 రెండు రోజులు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు వివిధ రకాల కార్యక్రమాలు ఉంటాయి. ఉత్సవాల్లో భాగంగా హెలికాప్టర్ రైడింగ్, బోటింగ్, హార్స్ రైడింగ్, రాక్ క్లైంబింగ్, లేజర్ షో, ఫ్లవర్ షో, శాండ్ ఆర్ట్ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. కొండ దిగువన పార్కింగ్ ఏర్పాటుచేశాం. పర్యాటకులకోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేయనున్నాం. పర్యాటకులు తప్పనిసరిగా బస్సుల్లోనే రావాలి. విద్యార్థినీ విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించేలా నృత్యం, గానం, నటన సహా వారికోసమే కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాం. చివరిరోజున జబర్దస్త్ బృందంతో వినోద కార్యక్రమం.. గాయని గీతామాధురితో సంగీత విభావరి, ఒడిశా, ఉత్తరాంధ్ర కళాకారులతో ప్రత్యేక నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నాం." అని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జీ.వి.సంతోష్, డిఎఫ్వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, వివిధ శాఖల అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పోపూరి వెంకయ్య, సొసైటీ చైర్మన్ సుబ్బారావు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, ఎమ్మార్వో, ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్యాసిరావు కి ఉత్తమ ప్రశంసా పత్రం రిపబ్లిక్ డే సందర్భంగా




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న టి సన్యాసిరావు పిసి 360 గారికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది గత నాలుగు సంవత్సరాలుగా పరారీలో ఉన్న గంజాయి కేసు ముద్దాయిని ఢిల్లీలో పట్టుకోవడంలో కీలకంగా సహకరించి అంకితభావంతో ప్రతిభ చూపినందుకు గాను టీ సన్యాసిరావు కి ఉత్తమ ప్రతిభా పుష్కరం రిపబ్లిక్ డే సందర్భంగా అందించడం జరిగింది

## యువగలం పాదయాత్ర మూడేళ్ల పూర్తయిన సందర్భంగా కర్నూలు జిల్లా కోర్టు ఆవరణ ముందు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు

ముఖ్య అతిథిగా...

ఏపి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి.రాష్ట్ర డైరెక్టర్...

జి.నాగముని



**నందికొట్కూరు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా.లోకేష్ బాబు యువగలం పాదయాత్రకు మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు జిల్లా కోర్టు ఆవరణ ముందు టిడిపి న్యాయవాదులు లీగల్ సెల్ సంబరాలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ బాబు కోర్టు వద్దనుండి ఈ కార్యక్రమం ప్రారంభించారని ఏపీ. ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్, జి.నాగముని చెప్పారు.కర్నూలు జిల్లా లీగల్ సెల్ టిడిపి లీడర్ న్యాయవాదులు ఆధ్వర్యంలో స్టేట్ సెక్రెటరీ లీగల్ సెల్ మరియు ఏపి ఈ.డబ్ల్యు.ఐ.డి.సి.రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని ఈ కార్యక్రమం నిర్వహించారు. కర్నూలుకోర్టు న్యాయవాదులు అందరు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కర్నూల్ టౌన్ జాయింట్ సెక్రటరీ మద్దీష్,యనమల శ్రీనివాసు,వి. శేషన్న,ధనా రెడ్డి,బాలాజీ, తేజ,అయ్య స్వామి,అనిత భాయి,కేశారం, ప్రసాదు,వాసు, కృష్ణ,రాజేష్, న్యాయవాదులు పాల్గొని యువగలం యాత్రకు మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా వేడుకలు చెసి ఆనందం వ్యక్తం చేశారు.

## ఎం బి పట్నంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

ముఖ్య అతిథి చింతకాయల అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఎం బి పట్నంలో గురువారం అన్న నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ జరుగుతున్నది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు విచ్చేయుచున్నందున నాతవరం మండలంలో గల కూటమి జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మూడు గంటలకు ఎం బి పట్నం రావాలని నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోరారు

## నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నా వంతు కృషి

జి.వెంకటరామిరెడ్డి,కమిషనర్ నందికొట్కూరు



**నందికొట్కూరు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్ జి. వెంoooకటరామిరెడ్డి శానిటేషన్ లో భాగంగా ఈ రోజు ఉదయం5.00 గ!! నుండి పగిద్యాల రోడ్డు,ఆత్మకూరు రోడ్డు,పటేల్ సెంటర్,ఓల్డ్ బస్టాండ్,అక్కడ ఉన్న డోర్ టు డోర్ చెత్త సేకరణ ప్రతిరోజు చేయాలని శానిటేషన్ సెక్రెటరీ లను మరియు శానిటేషన్ మేస్త్రీలు లకు ఆదేశించారు. కాలనీ వాసులను వాటర్ సప్లై శానిటేషన్ డోర్ టు డోర్ కలెక్షన్ జె ఎల్ ఎస్ ఆర్, క్లీనింగ్ ఓహెచ్ ఎస్ ఆర్ క్లినింగ్ ట్యాంక్స్ చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు,విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది,సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా పట్టణ సమ గ్రాభివృద్ధి: మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని










మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు.. ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ధన్యవాదాలు

వాడీవేడిగా మున్సిపల్ సమావేశం

దుకాణాల కేటాయింపు,పీహెచ్?సీ తరలింపుపై రగడ...

పార్టీ ఫిరాయింపుల పై కౌన్సిల్ సభ్యుల మధ్య స్వల్ప కాలిక వాగ్వాదం...

**చిలకలూరిపేట జనవరి 28( అఖండ భూమి న్యూస్):** పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రచిస్తూ, పట్టణం అభివృద్ధి పథంలో ప్రయణించేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విశేష కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ షేక్ ర?ఫాని చెప్పారు. బుధ?వారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన నిర్వహించారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన కొనసాగిన చర్చలో మున్సిపల్ చైర్మ?న్ జోక్యం చేసుకుంటూ మున్సిపాలిటీకి ప్ర?త్యేక నిధులు రావటానికి ఎమ్మెల్యే కృషి చేశార?ని, ఈ నిధుల?తో పార్టీల?కు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి ప?నులు చేపడతామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తెచ్చిన ఎమ్మెల్యే ప్ర?త్తిపాటి పుల్లారావుకు స?భ కృతజ్ఞతలు తెలిపింది. ఎజెండా చదువుతున్న సమయంలోనే పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి కల్పించుకొని బిల్లులు రాలేద?ని కొంత?మంది కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్ర?యించార?ని, అటువంటి కాంట్రాక్టర్లను టెండర్లలో పాల్గొన కుండా బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. కుక్కల బెడ?ద ఎక్కువగా ఉంద?ని, కుక్క?లు ప?ట్టే కార్య?క్ర?మం వేగవంతం చేయాలని సూచించారు.

**దుకాణాల కేటాయింపులో పాతవారికి అన్యాయం జరగదు..**

మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్ఆర్టీ రోడ్డులో ఐటీసీ ప్రహరీ గోడ పక్కన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దుకాణాల వ?ల్ల గ?తంలో ఉన్న పేదల పొట్ట కొట్టారని, ఈ దుకాణాల్లో గతంలో ఉన్న వారికే కేటాయించాలని సూచించారు. ఈ అంశంపై పదో వార్డు కౌన్సిల?ర్ బేరింగ్ మౌలాలి, పలువురు టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము ఎవరి పొట్టకొట్టలేదని, ఎవరికి అన్యాయం జరగదని చెప్పారు. ఈ అంశంపై వలేటి వెంకటేశ్వర్లు, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సమయంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీ హరిబాబు జోక్యం చేసుకొని గతంలో ఈ ప్రాంతంలో ఉన్న వారికే ముందుగా కేటాయించిన అనంతరమే కొత్త వారికి కేటాయిస్తామని తెలిపారు. ఇదే విష?యంపై చైర్మన్ రఫాని మాట్లాడుతూ ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, గతంలో ఉన్నవారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ స?మ?యంలో వలేటి వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్య?ల?పై స్వల్ప కాలిక వాగ్వాదం చోటు చేసుకుంది దీనిపై పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తీవ్ర అభ్యంత?రం వ్య?క్తం చేశారు. వైసీపీ అధినేత మొద?లు, మాజీ మంత్రి వ?ర?కు పార్టీలు మారిన వారేన?ని గుర్తు చేశారు. త?నును పార్టీ మారాన?ని చెప్ప?డం సరికాద?న్నారు.

**అర్బ న్ పీహెచ్సీ తరలింపు పై చర్చ...**

మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వర్లు మానుకొండవారిపాలెంలో ప్రతిపాదించిన అర్బన్ పీహెచ్సీని ఎందుకు చిలకలూరిపేట ప?ట్ట?ణానికి తరలిస్తున్నారని ప్రశ్నించారు. గతంలో ఇదే కౌన్సిల్ హాల్లో మానుకొండవారిపాలెం వార్డుకు పీహెచ్సీ ఏర్పాటుపై సభ ఏకగ్రీవంగా ఆమోదించార?ని గుర్తు చేశారు. ప్రతిపాదిత పాత ప్రభుత్వాసుపత్రి స్థలంలో తల్లిపిల్లల ఆసుప?త్రి నిర్మించాలని పలువురు ప్రజా సంఘాల వారు కోరుతున్నార?ని తెలిపారు.ఇలా వార్డు మ?ధ్య యుద్దాలు పెట్ట?వ?ద్ద?ని, అర్బ?న్ పీహెచ్?సీను మానుకొంద?వారిపాలెం వార్డు నుంచి తరలించవద్దని కోరారు. ఈ అంశంపై చైర్మ?న్ ర?ఫాని స?మాధానం చెబుతూ మారుతున్న ప?రిస్థితుల?కు అనుగుణంగా మారాల?ని, రెండు వేల జ?నాభ ఉన్న మానుకొండ వారిపాలెం క?న్న చిలకలూరిపేటలో ఉన్న జనభా అధికమని, అందుకే ఈ పీహెచ్సీని పట్టణంలో ఏర్పాటు చేయడం జరుగుతుంద?న్నారు. ప్రతిపాదిత స్థలంలో త?ల్లిపిల్ల?ల ఆసుప?త్రి డిమాండ్ పై చైర్మ?న్ స్పందిస్తూ ఈ విష?యంను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ల?నున్న?ట్లు వెల్ల?డించారు. వైసీపీ కౌన్సిలర్ వడితే కోట్యానాయ?క్ మాట్లాడుతూ త?మ వార్డులో క?మ్యునిటీ సెంట?ర్?పై భాగాన గిరిజ?న నిధులతో నిర్మిస్తున్న నిర్మాణాల?ను నిలిపివేశారని, గిరిజ?నుల?కు ఉపయోగపడే వాటిని ఎందుకు నిలుపుదల చేయాల్సి వ?చ్చిందో స?మాధానం ఇవ్వాల?ని కోరారు. ఇందుకు చైర్మ?న స?మాధానం ఇస్తూ క?నీసం మున్సిపాలిటీకి సమాచారం కూడా ఇవ్వ?కుండా క?ట్ట?డాలు నిర్మిస్తున్న క్ర?మంలో వాటిని అధికారులు నిలిపివేశార?ని, వారి నుంచి స?మాచారం పొందిన అనంతరం కట్టడాలను కొనసాగించేలా చ?ర్య?లు తీసుకున్నామ?ని వెల్ల?డించారు. ప?లు అంశాల?పై ఉన్న ఎజెండాలోని అంశాలు ఆమోదిస్తున్న?ట్లు ప్ర?క?టించి చైర్మ?న్ స?భ?ను ముగించారు.


## చంద్రబాబుకు చలి ఉత్సవాలు ముఖ్యమా!

గిరిజన ప్రాంతంలో డోలు మొతలు ప్రభుత్వానికి పట్టవా!

మారుమూల గ్రామాలకు రహదారులు లేక గిరిజనులు అవస్థలు

సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

**కోయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వాలు పాలకులు మారుతున్న గిరిజన ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టుక సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలో నడింపాలెం సెంటర్లో ఎం మాకవరానికి రోడ్డు నిర్మించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష నాలుగవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధి పేరుతో పర్యటనలకు ఉత్సవాలు పేరుతోనూ కోట్లాది రూపాయలు వృధా ఖర్చు చేస్తున్నారు తప్ప గిరిజనులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. మన్య ప్రాంతంలో ఏ గిరిజనుడు అడిగారని హైడ్రోపవర్ ప్రాజెక్టు తీసుకొచ్చారని ప్రశ్నించారు గిరిజన సంపదను దోచుకోవడానికి ఎర్రమట్టి క్వారీలు నల్లరాయి తవ్వకాలు జరుగుతున్నారన్నారు. నియోజకవర్గంలో పండే కాఫీ ఉత్పత్తులపై అనేక రకాల క్రిమి కీటకాలు ప్రబలి సంపద నాశనం అయిపోతున్న పాలకులకు పట్టదా అని అన్నారు రాజమండ్రి నుండి విజయనగరం వరకు ఏజెన్సీ మీదుగా భారీ రహదారులు నిర్మిస్తున్నారని ఇది గిరిజన ప్రాంత సంపద దోచుకుపోవడానికి మాత్రమే నిర్మిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో డోలిమూతలు లేని గ్రామాల అభివృద్ధిని చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రగల్బాలు పలుకుతున్నారు తప్ప కూటమి ప్రభుత్వం వల్ల గిరిజన ప్రాంతానికి ఒదిగింది ఏమిటని ప్రశ్నించారు గిరిజన ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లోని ఆడబిడ్డలు ప్రసవ వేదన తో సమీప ఆసుపత్రులకు తీసుకువెళ్లడానికి రహదారి సౌకర్యం లేక డోలుమోతులతో వెళ్లడం వల్ల తమ పిల్లలను తామే చంపుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు గిరిజన ప్రాంతంలో సేకరించే అటవీ ఉత్పత్తులను ప్రభుత్వం కొనక పోవడం వల్ల దళారులను ఆశ్రయించి గిరిజనులు నష్టపోతున్నారని అన్నారు గిరిజన ప్రాంతంలో రహదారులు వైద్యం త్రాగునీరు సాగునీరు లేక గిరిజనులు అల్లాడుతున్నారని అన్నారు. గత మూడు రోజులుగా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గ్రామానికి రహదారి నిర్మించాలని మూడు రోజులుగా పోరాడుతున్న ప్రభుత్వానికి పాలకులకు కళ్ళకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి గిరిజన ప్రాంత గిరిజనులు అనుభవిస్తున్న దుర్బల జీవితాలపై పూర్తి విచారణ చేపట్టి తక్షణమే గిరిజన ప్రాంత అభివృద్ధిపై దృష్టి సాధించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రశ్నిస్తుందని సత్యనారాయణ తెలిపారు. సిపిఐ పార్టీ చేస్తున్న నిరాహార దీక్షకు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు మాకవరం సర్పంచ్ కూడా చిన్న తల్లి సంఘీభావం ప్రకటించి నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, మాజీ సర్పంచ్ గు మ్మ రాంబాబు, మాకవరం సూపర్ సర్పంచ్ కూడా రాజబాబు, మాదల సత్యనారాయణ కమ్యూనిస్టు పార్టీ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# చెంచు గిరిజనులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ



స్వయం ఉపాధి సంస్థల అభివృద్ధి అవగాహన కార్యక్రమము

**యర్రగొండపాలెం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కె. వెంకట శివప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఏ. శ్రీశైలం వారు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా చెంచు గిరిజనులకు 30 రోజుల నన్నారి తయారీ ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ మరియు స్వయం ఉపాధి సంస్థల అభివృద్ధి అవగాహన కార్యక్రమమును ఏకలవ్య మోడల్ స్కూల్, దోర్నాల నందు ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు 15 చెంచు గూడెంలనుండి 60 మంది చెంచు గిరిజనులు (40 మంది మగవారు 20 మంది ఆడవారు) హాజరయ్యారు. ఈ కార్యక్రమంను ఉద్దేశిస్తూ ప్రాజెక్ట్ ఆఫీసర్ వారు ప్రతి ఒక్క చెంచు కుటుంబం నుండి ఈ కార్యక్రమంనకు హాజరయ్యి నన్నారి తయారు చేసే విధానం నేర్చుకోవాలని, దాని ద్వారా వాల్యూ అడిషన్ ప్రక్రియ ద్వారా నల్లమల బ్రాండ్ ద్వారా స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేస్కుని నన్నారి వ్యాపారాన్ని అభివృద్ధి చేయడం ప్రారంభించి వారి ఆర్థిక అభివృద్ధిని సాధించలని సూచించారు. ఆదే విధంగా వెదురు బొంగులతో అనేక రకాల వస్తువులు తయారీ చేసే శిక్షణ, ఉసిరి కాయలతో ఆమ్లా క్యాండి స్వీట్ తయారీ శిక్షణ, మిరప పొడి ప్రాసెసింగ్ యూనిట్ల శిక్షణ, మొదలగు అంశాలపై కూడా శిక్షణ అందిస్తామని వాటిని వినియోగించుకోవాలని తెలియజేసారు. శిక్షణ అనంతరం పొదుపు సంఘాల లో ఉన్నవారి అర్హతను బట్టి మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర లోన్ ల ద్వారా ఆర్థిక ప్రగతికి సూక్ష్మ స్తూల స్థాయి వ్యాపార యూనిట్లు అభివృధికి ప్రోత్సహిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మధుసూదనరావు, ఏ.పి ఐ.ఓ, గిరిజన సంక్షేమ శాఖ వారు మాట్లాడుతూ పాల గడ్డల ప్రాసెసింగ్ యూనిట్లు యర్రగొండపాలరం లో ఐటి.డి.ఏ. ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అందులో శిక్షణ తీసుకున్న వారి ద్వారా వ్యాపార యూనిట్లు ప్రారంభించి చెంచుల అభివృద్ధికి దోహదపడతామని వివరించారు. ప్రతిరోజు చెంచు గిరిజనులు హాజరైయి విలువైన శిక్షణ అంశాలను నేర్చుకుని అవగాహనా అభివృద్ధి సాధించలని వివరించారు. అదేవిధంగా ఏ. కరుణాకర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,ఆదర్శ యన్.జి.వో సంస్థ మరియు వారి సిబ్బంది 15 చెంచు గూడెలనుండి చెంచులను ఈ కార్యక్రమం కూడా వచ్చేలా అవగాహన కల్పించడం హాజరు అయ్యేలా కృషి చేయడంతో పాటు కరుణాకర్ మాట్లాడుతూ చెంచులకు ఇదొక గొప్ప సువర్ణ అవకాశం అని వారి అభివృద్ధికి ఇదొక మార్గదర్శకం అని ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ ఆఫీసర్ వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఇందులో భాగంగా ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్ శ్రీమతి ఇందుగారు, డేవిడ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి శిక్షణ కార్యక్రమం ముఖ్యమైన అంశాలను తెలియజేసారు. ఇందులో బాలసుబ్రహ్మణ్యం ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతు పాలగడ్డల పెంపకం ఐ.టి.డి.ఏ ద్వారా ప్రోతహిస్తున్నామని ఆసక్తి ఉన్నవారికి ఉచితంగా వాటిని అందిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. చివరిగా ప్రోగ్రాం కో ఆర్డినేటట్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆసక్తి ఉన్న చెంచులకోసం అని అన్ని చెంచు గూడెములనుండి ఆసక్తి ఉన్నవారందరు పూర్తి అయ్యే వరకు నిర్వహిస్తామని తెలియజేసారు. శిక్షణకు వచ్చేవారికి ఉచిత ఆటో సదుపాయం టిఫిన్, భోజనం, ఏర్పాటు చేస్తున్నామని వివరిస్తూ ఈ కార్యక్రమం నంకు హాజరయిన గిరిజనులందరికి అభినందనలు తెలియజేసారు.

## ఎంజేపీఏపి రెసిడెన్షల్ విద్యాసంస్థ నందు ఆకస్మాకిక తనికిలు నిర్వహించిన కోట్ల...





**డోన్ ప్రతినిధి, గణేష్, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని ఎంజెపిఏపి రెసిడెన్షియల్ విద్యాసంస్థ నందు విద్యా ప్రమాణాలు, వసతులు మరియు విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా సమీక్షించేందుకు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.పాఠశాల తరగతి గదులు, హాజరు రిజిస్టర్లు, శౌచాలయాలు, తాగునీటి సదుపాయాలు, స్టాక్ పాయింట్ సామగ్రి నిల్వ గది వంటి విభాగాలను అనేక అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. భోజనసదుపాయాలు ,అవసరాలు, సమస్యలు గురించి వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉచిత మధ్యాహ్న భోజన పథకం అమలు పై విద్యార్థులను సంప్రదించి వారి అభిప్రాయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే గారు, భోజన యొక్క నాణ్యత, రుచి, పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి.భోజనం తయారీ ప్రక్రియను కూడా సమీక్షిస్తూ, మెరుగుదలకు సంబంధించిన సూచనలు సంబంధిత అధికారులకు అందించారు.పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి పునాది కాబట్టి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య మరియు సరైన సౌకర్యాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## డోన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చేతులు మీదగా అఖండభూమి న్యూస్ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండరు ఆవిష్కరణ



**డోన్ ప్రతినిధి, గణేష్, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని ఆర్.టీ.ఓ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ. క్రాంతి కుమార్ చేతులు మీదుగా అఖండభూమి న్యూస్ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండరు ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల సమస్యలు ను అధికారులకు చేరవేస్తూ, ప్రజల్లో మంచి దినపత్రిక గా పేరొందిదని, భవిష్యత్ లో మరింత అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని అన్నారు...

## ఉచిత కంటి శిబిరమును సద్వినియోగం చేసుకోండి

గుమ్మనూరు నారాయణస్వామి (గుంతకల్ టీడీపీ ఇంచార్జ్)



**గుంతకల్లు ప్రతినిధి కసాపురం సురేష్ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు పాత గుంతకల్ శివాలయంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో వయసు పరిమితి లేకుండా కంటిలో పొర, చూపు మసక, కంటినొప్పి, నీళ్లు రావడం, చూపు తగ్గడం వంటి అన్ని రకాల కంటి సమస్యలను ఉచితంగా పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరమనే వారిని మీ ఇంటి నుండి బస్సు ద్వారా బళ్లారి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారు. ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి మీ ఇంటి వద్దనే చేరుస్తారు. ఆపరేషన్ పేషెంట్ తో పాటు మరొకరిని కూడా వెంట తీసుకు వెళ్ళవచ్చు అందరికీ భోజన సదుపాయాలు కూడా వారే కల్పిస్తారు.మీ అందరి సహకారంతో కేవలం 30 రోజుల్లోనే కర్నూలు జిల్లా నుండి అనంతపురం జిల్లా గుంతకల్లుకి వచ్చిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని గెలిపించినందుకు కృతజ్ఞత భావంతో అభివృద్ధితోపాటు సామాజికసేవలునిర్వహిస్తున్నాము. రేపటినుండి ఒక్కొక్క రోజు ఒకచోట రోటరీ స్కూల్ దగ్గర, ట్రావెల్స్ బంగ్లా, కసాపురం గ్రామం, రామలింగ కాంప్లెక్స్, నాగసముద్రం శిబిరాల నిర్వహిస్తారు ఇక్కడ తప్పిన వారు అక్కడ పోయి పరీక్షలు చేపించుకోవచ్చు. ఈ సమాచారాన్ని వార్డులోని కౌన్సిలర్ లు, ఇన్చార్జులు ప్రజలందరికీ తెలియపరచే బాధ్యత తీసుకొని, ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముక్కన్న గుణశేఖర్ , వార్డ్ ఇంచార్జ్ కోడిసిన ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ , మండల కన్వీనర్ రామన్న చౌదరి , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామప్ప , కూటమి ప్రభుత్వం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయమైన సేవలకు గ్రామ /వార్డు సిబ్బందికి శిక్షణ తరగతులు.

ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి రాజేష్




**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను పారదర్శంగా సేవలు అందించేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ప్రోగ్రాం అధికారి ఆర్. రామగోపాల్, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి రాజేష్ , లోహిత్, పరిపాలన అధికారి బాల మురళీకృష్ణ లు అన్నారు. కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ పాడేరు (గిరిజన సంక్షేమ శాఖ) లోని ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ (పిఎంయూ) ద్వారా చివరి స్థాయి సేవల అందజేతను బలోపేతం చేసే కార్యక్రమం కింద గ్రామ/వార్డు అచివాలయాల సిబ్బంది , డిజిటల్ అసిస్టెంట్ మరియు వెల్ఫర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు కు బుదవారం ఒక రోజు శిక్షణ అందించారు. ఈ శిక్షణలో సంక్షేమ పథకాలు తిరస్కరణలు, వాటి పరిష్కార విధానాలు, ఆధార్ కు సంభంధించిన సమస్యలపై చివరి స్థాయిలో సేవల అందజేయాతలో ఎదురయ్యే కార్యనిర్వహణ సమస్యలపై విస్తృతంగా వీరికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రోగ్రాం అధికార్లు మండల పరిషత్ పరిపాలన అధికారి బాల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఉత్సవాలను విజయవంతం చేయండి

నాతవరం ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 30వ తేదీ 31వ తేదీ లో జరగనున్న అనకాపల్లి ఉత్సవాలను ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని నాతో ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు ఉత్సవాల్లో భాగంగా అనకాపల్లి బెల్లం మార్కెట్లో పుష్ప ప్రదర్శన ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో గాయని సునీత ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు అలాగే అచ్చుతాపురం మండలం కొండకర్ల అవలు ప్రత్యేక బోట్లతో బోట్ షికారు పరవాడ మండలం ముత్యాల పాలెం బీచ్ వద్ద కబడ్డీ వాలీబాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు గాయని గీతా మాధురి ప్రత్యేక కార్యక్రమం కూడా ఉంటుందని అన్నారు నాతవరం మండలంలో గల 31 గ్రామపంచాయతీల్లో ప్రజలు ఉద్యోగులు నాయకులు ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశాల లో పాల్గొన్న నరసాపురం మురళీకృష్ణరాజు





**ప్రత్తిపాడు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు తాడేపల్లిగూడెం నియోజకవర్గం కార్యకర్తలు ఆత్మీయ సమావేశం తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త వద్దె రఘురాం అధ్యక్షతన లో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు మాజీ మంత్రివర్యులు ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ తణుకు నియోజకవర్గం సమన్వయకర్త కారుమూరి నాగేశ్వరరావు నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణ రాజు మాజీ మంత్రివర్యులు పిఎసి మెంబర్ ఆచంట నియోజకవర్గం సమన్వయకర్త చెరుకువాడ శ్రీ రంగనాథరాజు గోపాలపురం నియోజకవర్గం సమన్వయకర్త మాజీ హోమ్ మినిస్టర్ తానేటి వనిత రాజానగరం నియోజకవర్గ సమన్వయకర్త మరియు యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా మాజీ ఎంపీ అమలాపురం రాష్ట్ర మహిళ విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత అనురాధ ఉంగుటూరు నియోజకవర్గ సమన్వయకర్త పుప్పల వాసుబాబు ఎమ్మెల్సీ వంక రవీందర్ ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పివిఎల్ నరసింహారాజు రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు రామారావు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ప్రధానమంత్రి ఎన్టీఆర్ గృహాలు మంజూరైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు తక్షణమే మంజూరు చేయాలి

సి.పి.ఐ.(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు...



**నందికొట్కూరు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం వినోద్ మిశ్రా కార్యలయాములో బుధవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి లింగాల. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. అనంతరం పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూనందికొట్కూరు పట్టణంలో గత రెండు మాసాలకు క్రిందట 400 మందికి సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు మంజూరయ్యాయని అయితే బిల్లులు మంజూరు కావాలంటే తహసిల్దార్ ద్వారా పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని హౌసింగ్ అధికారులు తెలియజేయడం జరిగిందన్నారు.అయితే ఇంతవరకు తహసిల్దార్ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులు మంజూరైన ఇల్లు వెనక్కి పోతాయని ఆందోళన చెందుతున్నారు. అందువలన తక్షణమే తహసిల్దార్ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు.ఈ ధర్నా కార్యక్రమానికి ఇల్లు మంజూరైన లబ్ధిదారులందరూ ఉదయం 10 గంటలకు నందికొట్కూరు తహసిల్దార్ కార్యాలయం ధర్నాలో పాల్గొన లని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ తాలుక జిల్లా నాయకులు కాటేపోగు. సామన్న,టీ. నరసింహులు,వి.ఏసన్న, ఎం.నారాయణ,దామరాకుల. ఆనంద్, మహిళా సంఘం నాయకురాలు, నా.బేబీ,నా. ముత్తుజాబి,వి.నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానది చెంత... దళితన్నల చింత


జానాలగూడెం బాధితుల బెయిల్ కోసం పోరాడుతున్న..

పి.వి.రావు మాల మహానాడు కమిటీ నందికొట్కూరు బృందం...



**నందికొట్కూరు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పి.వి.రావు మాల మహానాడు కమిటీ అధ్యక్షుడు డి. వెంకటేష్ మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణంలోని ఉపకారగారంను పీ.వీ.రావు మాల మహానాడు కమిటీ నందికొట్కూరు కమిటీ సందర్శించి జానాలగూడెం బాధితులను పారమర్శించడం జరిగింది. ఘర్షణకు దారితీసిన పరిస్థితులు, న్యాయం కోసం పోరాటం,గురించి వారితో మాట్లాడడం జరిగింది. బాధితులు,మేము జైల్లో,మా ఆడవాళ్లు ఊర్లో బిక్కు,బిక్కు మంటూ ప్రాణనాలను హరిచేతిలో పెట్టుకొని, బ్రతుతకున్నాం మేము నిరక్ష్యారసులం మాగూడెంలో కరెంటు మూడు నెలల క్రిందట వచ్చింది.రోడ్లు సక్రమంగా లేవు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడలేదు.మా జీవనధారం ఇంజిన్ బోట్ జానాలగూడెం నుండి సోమశిల కు ప్రయాణికులను అవతలికి, ఇవతలికి దాటించి మాజీవనం గడుపుతున్నాం.మాజీవనోపాధి అయిన ఇంజిన్ బోట్ వేయకుండా, అగ్రవర్ణాల వారు, అడ్డుకొని,మా కడుపులు కొడుతున్నారు. ఎన్నో యేండ్ల నుండి మా జీవన వృత్తి బోట్ వేసుకొని బ్రతకడం మాకు పొలాలు లేవు.చుట్టూ, కొండలు,గుట్టలు, లోయలు, అడవులు, మాకు ఇది తప్ప బ్రతకడానికి వేరే మార్గం లేదు. ప్రభుత్వాలపైన మాకు నమ్మకం లేదు.మాకు ఆదేవుడే దిక్కు అని బాధితులు కన్నీటి పర్యంతం అయ్యారు.మేము బాధితులకు అండగా న్యాయ పోరాటం చేద్దాం ధైర్యంగా ఉండండి అని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి.వి.రావు మాల మహానాడు కమిటీ నందికొట్కూరు అధ్యక్షులు డి. వెంకటేష్ నాయకులు బండారు. శ్రీనివాసులు, మధు,ఆరే.రాజు, మల్రెడ్డి,రవికుమార్,చెరుకు.నడిపెన్న, బాధితుల బంధువులు,రామేశ్వర్, ఏసేపు,పెరుమాళ్ళ,కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.


## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం



**శ్రీశైలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాదం వితరణకు జి. దయానంద్, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రం వారు ఈ విరాళం రూ. 1,00,016/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులుకె.అయ్యన్నకు అందజేయడం జరిగింది.దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## న్యూఢిల్లీలో పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సభలో పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి.శబరి



**నందికొట్కూరు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ పోటీని తట్టుకొని, అగ్రరాజ్య అధిక మొత్తాల్లో వేస్తున్న సుంకాలను ఢీ కొని నిలుస్తూ భారత దేశ భవిష్యత్తును నిర్ణయించే ఈ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమావేశాల తొలి రోజు న్యూ ఢిల్లీలో బుధవారం పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ప్రసంగంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి....

## నందికొట్కూరు పట్టణం జగనన్న కాలనీలో సమస్యలు పరిష్కరించకపోతే రిలే నిరాహార దీక్షలు చేస్తాం

సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నాగేశ్వరరావు...




**నందికొట్కూరు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ జి.వెంకటరామిరెడ్డికి సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నాగేశ్వరరావు సి.పి.ఎం నాయకులు టి. గోపాలకృష్ణ,ఎస్ ఉస్మాన్ భాష కాలనీ ప్రజలతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎం. నాగేశ్వరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీలో 2500 పక్క గృహాలు నిర్మించారని కాలనీలో రోడ్లు,కరెంటు,నీటి వసతి లేక ప్రజల నివాసం ఉండ లేక పోతున్నారని వారు తెలియజేశారు.ప్రభుత్వం కనీసం వీధిలైట్లు వేసే దిక్కు లేదని ఆయన ఆరోపించారు. పబ్లిక్ మినీ ట్యాంకులకు కుళాయిలు ఏర్పాటు చేయాలని,వాల్స్ లేకపోవడం మూలంగా నీరు వృధా అవుతుందని వారి దృష్టికి తీసుకెళ్లారు.కాలనీలో రోడ్లు లేక ప్రజలు రాకపోకలకు వాహనాలు తిరగడానికి లేకపోవడం మూలంగా మహిళలు,పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జగనన్న కాలనీలో అంగన్వాడీ కేంద్రం,ప్రాథమిక స్కూలు, సచివాలయం, చౌక డిపో ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారం కోసం పరిశీలించి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజు, మద్దిలేటి, సుధాకర్,కాలనీ వాసులు గోకారి,మాభాష, షేక్షావలి,మునీర్, పరిదా,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఆంధ్ర సర్వేతో అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యం

నుర్మతి సచివాలయానికి డిప్యూటీ ఎంపీడీఓ సన్యాసిరావు సందర్శన.



**జి.మాడుగుల జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని నుర్మతి గ్రామ సచివాలయాన్ని డిప్యూటీ ఎంపీడీఓ సన్యాసిరావు బుధవారం సందర్శించారు. అక్షర ఆంధ్ర సర్వే అమలు తీరును ఆయన పరిశీలించారు. సర్వే పనులు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం జరుగుతున్నాయా లేదా అన్నదానిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వేలో పాల్గొంటున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి కుటుంబాన్ని కవర్ చేస్తూ అర్హులైన వారిని గుర్తించాలన్నారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సర్వే వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. అక్షర ఆంధ్ర సర్వే ద్వారా అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యమని పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సర్వే పురోగతిపై తరచూ సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ను కలిసిన చదరం చంటిబాబు





**జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో పార్టీ జాతీయ అధ్యక్షులు,సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టీడీపీ పార్లమెంట్ కమిటీ వర్క్ షాపు జరిగింది.ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ను కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన ఇటీవల కాకినాడ పార్లమెంట్ కమిటీలో కార్య నిర్వాహక కార్యదర్శిగా నియమితులైన చదరం చంటిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువనేత నారా లోకేష్ సూచించినట్లు చదరం చంటిబాబు మీడియాకు తెలిపారు.

## గొల్లపల్లి ' కేసినేనిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది




**త్రిపురాంతం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం లోని గొల్లపల్లి మరియు కేశినేని పల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే వెల్లంపల్లి గ్రామంలో వరి మరియు మొక్కజొన్న పంటలు పరిశీలించడం జరిగింది. పంటలను పరిశీలిస్తూ పంటలు వేసిన ప్రతి రైతు రబీ సీజన్ కు సంబంధించి పంట నమోదు చేపించు కోవాలి అని రైతులకు తెలియచేసారు. అదే విధముగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని వాళ్ళు ఉంటే తప్పనిసరిగా చేపించు కోవాలి అని తెలియచేసారు. అదేవిధంగా యూరియా నిల్వలు సమృద్ధిగా త్రిపురాంతకం మండలంలో ఉన్నాయి అని రైతులకు కావలసిన మెరికే యూరియా మాత్రమే తీసుకోగలరని,తొందరపడి యూరియా దొరకదు అని అధికముగా యూరియా కోని నిల్వ చేసుకొనరాదు అని తెలియ చేసారు. చిరు పొట్ట దశలో ఉన్నపుడు యూరియా బదులుగా అమోనియం సల్ఫేట్ మరియు పోటాష్ వేసుకోవాలి అని సూచించారు. మొక్క జొన్న సీడ్ పంటలు వేసిన ప్రతి రైతులు కంపెనీ ప్రతినిధులతో అగ్రిమెంట్ తప్పనిసరిగా చెపించుకోవాలి అని తెలిపారు.అదే విధముగా రబీ పంటలు వేసిన రైతులు పంట నమోదు చేపించు కోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు మంత్రు నాయక్, జాషువా మరియు గ్రామ రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం



**శ్రీశైలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు యన్. అమరయ్య, అమరావతి వారు అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావును పరామర్శించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు..



**చిలకలూరిపేట జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు ఇటీవల మో చేతికి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న నేపథ్యంలో, పలువురు ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా పరామర్శించారు.మున్సిపల్ చైర్మన్ రఫాని బుధవారం శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స తర్వాత జాగ్రత్తల గురించి వివరాలు తెలుసుకుంటూ, త్వరగా పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.శ్రీనివాసరావును పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్?తో పాటు కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, హరిత, చెమిటిగంటి పార్వతి, సుజాత, కరుణలు, మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రవుఫ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లోనూ, మున్సిపల్ వ్యవహారాల్లోనూ చురుగ్గా ఉండే శ్రీనివాసరావు త్వరలోనే కోలుకుని మళ్లీ ప్రజాసేవలో నిమగ్నం కావాలని కోరుకుంటున్నామని తెలిపారు.


## రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ తోనే సాధ్యం : అనగాని శివప్రసాద్





**( రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, జనవరి 28, అఖండ భూమి న్యూస్) మండల పరిధిలోనిజొన్నలగడ్డ వారి పాలెం నుండి పొదిలివారిపాలెం వరకు కోటి 50 లక్షల రూపాయల ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగానే శివప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి పులి నాగమల్లేశ్వరి అధ్యక్షత వహించారు. దశాబ్దాల కాలంగా నాలుగు గ్రామాల మధ్య సరైన రహదారి నిర్మాణం లేక అవస్థలు పడుతున్నారని రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్మాణదారులకు సూచించారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంఅన్ని రంగాల్లో త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పోలవరం ప్రాజెక్టు ఇప్పటికే పూర్తి గావచ్చిందని ప్రజలందరూ కూడా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, బాపట్ల పార్లమెంటరీ ఆర్గనైజరీ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, జనసేన పార్టీ కన్వీనర్ మత్తి భాస్కరరావు, రాష్ట్ర నాయకులు దివి రాంబాబు, డీసీ చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి, కొనకాల రవి కిరణ్, పూషడుపు కుమారస్వామి, ఈవూరి దుర్గాప్రసాద్, పీటా వెంకటేశ్వర్లు, అనగాని ఆంజనేయులు ,గాదె సాంబశివరావు, పూల సాంబయ్య, యేమినేని కోటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనం ఇస్తాడు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసు నమోదు

నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా ఎస్పీ మరియు నర్సీపట్నం డి.ఎస్.పి ఉత్తర్వులు ప్రకారం నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ పర్యవేక్షణలో నాతవరం పోలీసు వారు బుధవారం నాతవరం జిల్లేడు పూడి డియర్ వరం గ్రామ పరిసర ప్రాంతాలలో డ్రోన్ తో నిఘా పట్టి నలుగురు వ్యక్తులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిని పట్టుకోవడం మైనది వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పెట్టడం అయినది అని వారు తెలిపారు

## అడవి జంతువుల దాడిలో చనిపోయిన పశు వులకు నష్టపరిహారం అందజేత

అడవి జంతువులకు ఎటువంటి ప్రాణా హాని జరగకుండా ప్రత్యేక చర్యలు



**యర్రగొండపాలెం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** 28.01.2026. గంజివారిపల్లి రేంజ్ పాలుట్ల సెక్షన్ పరిధిలో 2025 వ సంవత్సరం లో అడవి జంతువుల దాడిలో చనిపోయిన పశువులకు సంబంధించి డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం వారు పశువుల యజమానులు .దేశావత్. బస్సే నాయక్, కుడుముల. అంకన్న, కరంతోటె. సేవ నాయక్ లకు ఒక్కొక్కరి రూ.35,000/- చొప్పున నష్టపరిహారం క్రింద రూ. 1,05,000/- లు మంజూరు చేయడమైనది. బుధవారం రోజు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, గంజివారిపల్లి వారు చెక్కులను బాధితులకు అందజేసినారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, గంజివారిపల్లి వారు మాట్లాడుతూ అడవులు మరియు వన్యప్రాణులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు డిపార్ట్మెంట్ తీసుకుంటుందని, ప్రత్యేకంగా వచ్చే వేసవిలో అడవిలో నిప్పు పడకుండా అటవీ సమీప గ్రామాలలో ఇప్పటికే పోస్టర్లు అతికించడం, అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడమైనది. అలాగే అడవి జంతువుల వలన ఎవరికైనా నష్టం జరిగినట్లయితే వెంటనే అటవీశాఖ వారికీ తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ఖ.జప్ర.నారాయణ మరియు బీట్ ఆఫీసర్ చీ.రోశయ్య పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఆదివాసీ లకు నూరు శాతం రిజర్వేషన్ హామీ అమలు పై సీఎం స్పష్టత ఇవ్వాలి

సిఎం స్పందించకుంటే ఉద్యమం తీవ్రతరం.

స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్.

ఐటిడిఎ వద్ద ఆదివాసీ డీఎస్సీ అభ్యర్థుల 24 గంటల నిరసన దీక్ష ప్రారంభం





**కో య్యూరు (పాడేరు) అల్లూరి జిల్లా జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** జిఒ-3 రిజర్వేషన్ అమలు, స్పెషల్ ఋాజ పై సిఎం చంద్రబాబు నాయుడు హామీని అమలు పై స్పష్టత ఇవ్వాలని, గిరిజన నిరుద్యోగుల కోసం ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ఆదివాసి నిరుద్యోగులు, ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ ముఖ్య సలహా దారులు పి. అప్పల నరస రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు చెందిన షెడ్యూల్డ్ ఏరియా ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ పాడేరు జిల్లా కేంద్రం లో ఆదివాసీ నిరుద్యోగుల సంఘం, ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ఐటిడిఎ గేటు ఎదుట బుధవారం 24 గంటల నిరసన దీక్ష ను పి. అప్పల నరస ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ 100% ఉద్యోగ రిజర్వేషన్ తక్షణమే అమలు పై ఆర్డినెన్స్ జారీ చేయాలని, 2026 మెగా ఋాజ లో ఆదివాసీ నిరుద్యోగులకు టీచర్స్ పోస్టులు కేటాయించాలని కోరారు. ఐదవ షెడ్యూల్డ్ పేరా 2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసే వరకు రాష్టంలో ఆర్డినెన్సు అమలు చేయాలని, ప్రభుత్వం విజ్ఞప్తి చేశారు. జిఒ-3 రిజర్వేషన్ సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 22 ఏప్రిల్ 2020లో ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ జిఒ-3 రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. అప్పటినుంచి ఆదివాసీలు జిఒ- 3 రిజర్వేషన్ కాపాడాలని, గిరిజన నిరుద్యోగులు కోసం ప్రత్యేక డిఎస్సి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో వినతులు, విజ్ఞప్తులు, నిరసనలు, ఆందోళనలు చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం జిఒ-3 రిజర్వేషన్ సమస్యను నాలుగేళ్లు అటకెక్కించిందని, ఆదివాసీల ఆందోళనలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చూపడంతో స్థానిక ఆదివాసిలకే దక్కాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తోందని తెలిపారు. ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే జిఒ-3 రిజర్వేషన్ ను పునరుద్ధరిస్తామని 2024 జనవరి 20న అరకు ఎన్నికల సభలో ప్రతిపక్షనేతగా సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. కోల్పోయిన ఉద్యోగ రిజర్వేషన్ కోసం ఆందోళనలు చేస్తున్నా సిఎం చంద్రబాబు హామీ నేటికీ అమలు చేయకపోవడం ఆదివాసీల హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లపై నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. జిఒ-3 రిజర్వేషన్ కు ప్రత్యామ్నాయం చూపకుండానే ప్రభుత్వం మెగా డిఎస్ సి-2025 నిర్వహించడంతో ఆదివాసి యువతకు దక్కాల్సిన ఉద్యోగాలు కోల్పోయి తీవ్ర ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం జిఒ-3 రిజర్వేషన్ కి సంబంధించి ప్రత్యామ్నాయం చూపడంలో, ఆదివాసీల ఉద్యోగ అవకాశాలు కాపాడే రిజర్వేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ పై నిర్లక్ష్యం చేస్తోందని, పోరాటాలతోనే తమ హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లను సాధించడం సాధ్యమవుతుందని, అన్ని సంఘాలు పార్టీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జోన్ 01 విశాఖపట్నం లో పాడేరు అల్లూరు జిల్లాను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. రంపచోడవరం పాడేరు కలిసి ఉందని జోన్ 2 లో ప్రభుత్వం కలిపింది. డీఎస్సీ సాధన కమిటీ కో కన్వీనర్ కూడా రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్సి సాధన కమిటీ కన్వీనర్ సాగిన ధర్మానపడాల్ ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సత్యనారాయణ భాను డిపి శంకర్, భాను సిహెచ్ రావు, రాజం నాయుడు, దిలీప్ ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్నారావు , కృష్ణం పడాల్, సురేష్, రాజేంద్రప్రసాద్, స్వాతి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘ నాయకులు మద్దతు ఇచ్చారు: సలీం దీూ జిల్లా ప్రెసిడెంట్, కిరణ్ దీూ జిల్లా జనరల్ సెక్రెటరీ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వరరావు, కోటేశ్వరరావు, విజయ ప్రకాష్, ఎఎఅ పాత్రుడు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం లో,చెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం







**శ్రీశైలం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం కల్పిస్తున్న ప్రతీ నెలలోనూ ఒకరోజున చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించడం జరిగింది. గత నెలలో ముక్కోటి ఏకాదశి రోజున (30.12.2026) ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రతీ నెలలో కూడా చివరి బుధవారం రోజున చెంచు గిరిజన భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈ రోజు ( 28.01.2026) చెంచు భక్తులకు శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం ఉచితంగా దర్శించుకున్నారు. మొత్తం 232 చెంచు గిరిజనులు ఈ రోజు స్వామివార్ల స్పర్శదర్శనం, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. స్థానిక మేకలబండ, హాటకేశ్వరం, సున్నిపెంటలోని చెంచుభక్తులతో పాటు పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం హనుమాపురం తాండ, మాచర్ల మండలం బోధనంపాడు, దుర్గి మండలం తేరాల నుంచి కూడా చెంచు భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన చెంచు గిరిజనులకు దేవస్థానం ఉచిత వసతి, అల్పాహార, భోజన సదుపాయం కల్పించింది. అదేవిధంగా దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ రోజు ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి విచ్చేశారు. ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద దేవస్థానం అధికారులు వారికి ఆహ్వానం పలికారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్?నాయుడు మాట్లాడుతూ తాము పదవీబాధ్యతలను స్వీకరించిన వెంటనే స్థానిక మేకలబండ చెంచుగూడెములను సందర్శించానన్నారు. ఆ సందర్భంలో చెంచు భక్తులు తమకు స్వామివారి స్పర్శదర్శనాన్ని కల్పించవలసినదిగా కోరడం జరిగిందన్నారు. తదనుగుణంగా ధర్మకర్తల మండలి సమావేశంలో చెంచుభక్తులకు నెలలో ఒకరోజున ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించాలని ర్మకర్తల మండలి సమావేశములో తీర్మానించడం జరిగిందన్నారు. నెలలో ఒకరోజున చెంచు భక్తులకు ఈ ఉచిత స్పర్శదర్శనం కల్పించడం జరుగుతున్నదన్నారు. తరువాత కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ చెంచు భక్తులు శ్రీ భ్రమరాంబాదేవివారిని తమ కూతురిగా, శ్రీ మల్లికార్జునస్వామివారిని తమ అల్లునిడిగా భావిస్తారన్నారు. దేవస్థానంలో జరిగే ఆయా ఉత్సవాలలో గ్రామోత్సవం నందు ప్రత్యేకంగా చెంచుల సంప్రదాయ నృత్యాలను దేవస్థానం ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అలాగే ఇటీవల జరిగిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో దివ్య కల్యాణమహోత్సవానికి చెంచు భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందన్నారు. శ్రీస్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి వారి సహకారాన్ని తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి గంగమ్మ, ఐ.టి.డి.ఏ సిబ్బంది పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా భూములు రీ సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు!

రైతులకు నోటీసులు ఇవ్వకుండా

రీ స ర్వే చేస్తున్న సర్వేర్లు.

రైతులే అద్దులు చూపించాలని చెబుతు న్న

సంబంధిత సర్వే అధికారులు.

మేము కొలిచేదే లేదు ఏం చేసుకుంటా రో

చేసుకోపోండి అంటున్న అధికారు లు,

కోర్టులో లేకపోయినా అధికారులే ఉంద ని నిర్ధారణ

చేయడం ప్రశ్నార్థకంగా వుంది



**పత్తికొండ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎంతో పకడ్బందీగా భూములను రి స ర్వే చేయాలని గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో తప్పులు తడకగా జరిగిన దానిని సరిద్దిదాలనే ముఖ్య ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిన రీ సర్వేలో ఎలాంటి తప్పులకు ఆస్కా రం లేకుండా చాలా పకడ్బందీగా కొన సాగించాలని ఉన్నతాధికారులు ఆదేశిం చిన రైతులకు మాత్రం అందిన ద్రాక్షావ లే మిగిలిపోతుందని ఎమ్మార్పీఎస్ రా ష్ట్ర కో-కన్వీనర్ రామకొండ వెంకటేష్, జిల్లా అధ్యక్షులు బురుజల పులికొండ లు అన్నారు.బుధవారం స్థానిక ఎమ్మా ర్పీఎస్ కార్యాలయంలో విలేకరుల స మావేశం నిర్వహించి వారు మాట్లాడు తూ గ్రామాలలో రైతులు ఎలాంటి ఇ బ్బందులు గురికాకుండా ఉండాలని ముఖ్య ఉద్దేశ్యముతో వంద సంవత్స రాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వంలో జరిగిన సర్వేను మరల కూటమి ప్రభుత్వం రీ సర్వే ప్రారంభించిన తరుణంలో రెవె న్యూ అధికారులు ముందస్తుగా భూమి కలిగిన హక్కు ధార రైతులకు ఫారం 9 (2)నోటీసులను ముందుగానే పంపి స ర్వే చేయాలని ఉన్నత అధికారులు ఆదే శించిన స్థానిక గ్రామ రెవెన్యూ అధికారు లు వీఆర్వో,విలేజ్ సర్వేరు,తలార్లు మా త్రం ప్రభుత్వం చెప్పిన మాటలను తుం గలో తొక్కి నోటీసులు పంపకుండా పొ లాల్లోకి వెళ్లి రీ సర్వే చేయడం దీని వెన క గమన్వారం ఏంటని వారు ధ్వజమెత్తా రు,గ్రామాలలో భూములకు సంబంధిం చి ఎన్నో ఏళ్లగా భూ సమస్యలు పేరుకు పై ఉంటున్న ఏ రకమైన ఇబ్బందులు ఉ న్న సర్వే చేసి అధికారులు చూపించా ల్సిందిపోయి పొలాల్లోకి వెళ్లి దర్జాగా ఒ కచోట కూర్చొని వారు కావలసిన సమా చారాన్ని చేరు తీసుకొని తూతూ మం త్రంగా రీసర్వేలు కొనసాగిస్తున్నారని అ న్నారు.అదే కోణంలో దేవనకొండ మండ లం వెలమకూరు గ్రామ రెవెన్యూ పరిధి లో 278/1,278/2,275 సర్వే నెంబర్ గల రైతులకు సమాచారం లేకుండా వా రి పొలాల్లోకి వెళ్లి సర్వే చేస్తూ ఉండగా సంబంధిత రైతులు మాకెందుకు సమా చారం ఇవ్వలేదని ఫోను ద్వారా అడిగి తే మీది కోర్టులో ఉందని నిర్లక్ష్యంగా స మాధానం చెబుతూ మేము కొలిచేదే లే దంటూ మాట్లాడటం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు.రైతుల మధ్య అధికారులే భూ తగదాలను సృష్టించడం ఎంతవర కు సమంజసమని ధ్వజమెత్తారు,ఇ లాంటి అధికారులపై జిల్లా ఉన్నతాధికా రులు వెంటనే పునరాలోచన్న చేసి చర్య లు తీసుకోవాలని లేని పక్షంలో ఎమ్మా ర్పీఎస్ ఆధ్వర్యంలో భుహక్కుదారుల రైతుల పక్షాన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు,డిప్యూటీ తాసిల్దార్ ను వివరణ అడగగా సంబంధిత సర్వేర్లతో మాట్లాడి న్యాయం చేస్తామని అన్నారు

## ప్రత్తిపాడు మండలంలో పలు కుటుంబాలకు ముద్రగడ గిరిబాబు పరామర్శ



**ప్రత్తిపాడు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని బుధవారం పలు గ్రామాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన చెరుకు వెంకటరావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన బుద్ద రాజారావు భార్య ఇటీవల మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లి రాజారావు కుటుంబ సభ్యులు పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన పెట్లు కొండబాబు తల్లి ఇటీవల మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన యజ్జు రాజు తండ్రి రామారావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపం తెలియజేశారు. శరభరం గ్రామానికి చెందిన పోకల సత్తిబాబు తండ్రి తమ్మారావు ఇటీవల మృతి చెందారు గజ్జన పూడి గ్రామానికి చెందిన సారిపల్లి చిట్టిబాబు ఇటీవల మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన నామాల బూరయ్య భార్య సూర్యకాంతం ఇటీవల మృతి చెందారు. చింతలూరు గ్రామానికి చెందిన దేశిరెడ్డి నూకరాజు తండ్రి రామచంద్రరావు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు ఆయా గ్రామాల్లో పర్యటించి ఆయా కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.గజ్జనపూడి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త అనకాపల్లి నూకరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయము తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు నూకరాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన నామాల సతీష్ కిడ్నీ ఇన్ఫెక్షన్ తో ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయము తెలుసుకున్న ముద్రగడ గిరిబాబు సతీష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి నాని పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**యర్రగొండపాలెం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం యర్రగొండపాలెం సీఐ కె అజయ్ కుమార్ రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యమైన కూడలి, బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్లు జరిగే ఏరియాల వద్ద ప్రజలకు, వాహనచోదకులకు అవగాహన ప్లెక్సీలు ఏర్పాటుచేయటం, జాతీయ రహదారిపై రోడ్డు భద్రత, రక్షణ, అతివేగం వంటి విషయాలపై సంకేత బోర్డులతో అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే ప్రమాదాల్లో తలకు తీవ్రగాయాలై మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ఎక్కువ స్పీడ్ వెళ్లరాదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం బ్రేక్ ఇన్స్పెక్టర్ మాధవరావు, ఎస్సై పి చౌడయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 29- 01 - 2026

# తంటికొండలో అశ్లీల నృత్యాలపై కేసు నమోదు



ఇద్దరు ఆర్గనైజర్లు, 3 గురు డ్యాన్సర్ లు అరెస్టు

**జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం తంటికొండ గ్రామంలో ది.వి.18-01-2026 తేదీ రాత్రి, తెల్లవారితే 19-1-2026 2.30 -- 3.30 గం!!ల ప్రాంతంలో గ్రామంలోని కుంతీదేవి అమ్మవారి జాతర సందర్భంగా అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు మరియు అశ్లీల నృత్యాలు చేసిన డ్యాన్సర్ ల పై కేసు నమోదుచేసి అదే గ్రామానికి చెందిన ఆర్గనైజర్లు: 1) కండెల్లి అశోక్ కుమార్; 2) సుంకర దుర్గా ప్రసాద్, డ్యాన్సర్ లు: రాజమహేంద్రవరానికి చెందిన 3) గుర్రం ఏసుబాబు ఏ రోహిణి 4) కానూరు సుబ్రమణ్యంఏనక్షత్ర; రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన 5) పిల్లి మహేష్ ఏ మహీ అనువారిని ది.వి.28-01-2026 తేదీన గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం 1వ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు కోరుకొండ సి.ఐ ఎస్.వి.వి.ఎస్.మూర్తి తెలిపారు.

**ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ**

గోకవరం పోలీసు స్టేషన్ మరియు కోరుకొండ సర్కిల్ పరిధిలోని ప్రజలు గ్రామ దేవతలు మరియు అమ్మవార్ల ఉత్సవాలు, ఊరేగింపులు, జాతరలు నిబంధనలకు లోబడి చట్టపరిధిలో జరుపుకోవాలని, ఉత్సవాలు, ఊరేగింపులు, జాతరలకు పోలీసు శాఖ మరియు సంబంధిత శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని, ఉత్సవాల్లో శాంతి భద్రతల సమస్యలు రాకుండా సమతుల్యం పాటించాల్సిన బాధ్యత కమిటీ వారిదేనని, ఉత్సవాలు, ఊరేగింపులు, జాతరల వివరాలు, అందులోని ప్రోగ్రామ్స్ మరియు అందులో పాల్గొనే వారి వివరాలు (జుజవత్ రాతీస్త్రుఖఅఅఓవతీం) మొదలగు పూర్తి వివరాలు పోలీసు వారికి తెలియపరచాలని, అసాంఘీక కార్యకలాపాలు, గుండాట, పేకాట మొదలైనవి ఎవరూ ప్రోత్సహించరాదని, ఆడరాదని, అశ్లీల నృత్యాలు, పాటలు, ప్రసంగాలు; రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, ఫ్లెక్సీలు వివాదం కాకూడదని, వివధాస్పద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లైతే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పబ్లిక్ మరియు ప్రైవేట్ ప్రదేశాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటుకు సంబంధిత శాఖ మరియు ఎస్పీ గారి నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

# అంగన్ వాడీ ల ద్వారా సమగ్ర సేవలు అందించాలి

**జిల్లాలో సామ్,మామ్ ఉన్న పిల్లలు ఉండకూడదు.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**పత్తికొండ జనవరి 28 అఖండ భూమి న్యూస్ :** అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, పిల్లలకు సమగ్రమైన సే వలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి ఆదేశించారు.బుధవారం పత్తికొండ ఎమ్ కన్వెన్షన్ హాల్ లో పత్తికొండ డివి జన్ సిడిపిఓలు,అంగన్వాడీ సూపర్వైజ ర్లతో,అంగన్వాడి కార్యకర్తలతో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాల అమలు పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్?వా డీ కేంద్రాలలో పిల్లలకు నాణ్యత భోజ నం అందించడంతో పాటు విద్యాబోధ న,ఆటపాటలు బాగా నేర్పించాలన్నా రు.పిల్లలందరినీ ఉదయం 9 గంటలకి అంగన్వాడి కేంద్రానికి తీసుకురావాల ని,ఉదయం నుండి సాయంత్రం 4 గంట ల వరకు ఖచ్చితంగా అంగన్వాడీ కేం ద్రంలోనే ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశా రు.పిల్లలు కేంద్రానికి వచ్చినప్పుడు వా రు స్నానం చేసి,శుభ్రమైన బట్టలు వేసు కున్నారా లేదా అని గమనించాలన్నా రు.కేవలం రైమ్స్,ఏబిసి లు లేదా 123 లు మాత్రమే కాకుండా,వారికి క్రమశిక్ష ణ,వస్తువులను పంచుకోవడంమరియు కేరింగ్ వంటివి నేర్పించాలన్నారు పిల్లల కు కేవలం సాధారణ రైమ్స్ (పాటలు) మాత్రమే కాకుండా, టీవీల ద్వారా దృ శ్య రూపంలో పాఠాలు నేర్పించాలని, అందుకు తగిన చర్యలు తీసుకుంటా మన్నారు.మన జిల్లాలో సామ్ మరి యు మామ్ ఉన్న పిల్లల సంఖ్య ఉండ కూడదన్నారు.గర్భిణీలు బాలింతలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, కౌన్సి లింగ్ ఇవ్వడం మరియు హోమ్ విజిట్స్ చేయడం అంగన్?వాడీ కార్యకర్తల బా ధ్యత అన్నారు.టీహెచ్ఆర్ పంపిణీ ప్రతి నెల మొదటి వారంలోనే పంపిణీని పూ ర్తి చేయాలన్నారు.అటెండెన్స్ మరియు ఇతర ప్రభుత్వ పథకాల టి హెచ్ ఆర్ వివరాలను ప్రభుత్వం అందించిన మొ బైల్ యాప్?లలోనే ఖచ్చితంగా అప్?లోడ్ చేయాలన్నారు.అంగన్?వాడీకి సరఫరా అయ్యే సరుకులను గుడ్లు,రేషన్ మొద లైనవి అంగన్?వాడీ కార్యకర్తలు నిశితం గా పరిశీలించాలన్నారు.గుడ్లు నాణ్యం గా లేకపోయినా లేదా రేషన్?లో పురు గులు ఉన్నా వాటిని వెంటనే తిరస్క రించాలని,ఫోటోలు తీసి ఆధారంగా ఉంచుకోవాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు.నాణ్యత లేని వస్తువులను అంగీకరిస్తే భవిష్యత్తులో తనిఖీలు జరిగినప్పుడు మీకే ఇబ్బంది కలుగుతుందని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని హెచ్చరించారు.. అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిరోజూ కనీసం రెండు ఇళ్లనైనా సందర్శించి,తల్లిదండ్రులకు మరియు ఇంట్లో ఉండే పెద్దవారికి పిల్లల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించా లన్నారు.ముఖ్యంగా ఆడపిల్లల చదువు విషయంలో తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని, ఆడపిల్లలను చదివిస్తేనే భవిష్యత్తులో వారు మిమ్మల్ని బాగా చూసుకుంటారనే క్లారిటీ తల్లిదండ్రులకు ఇవ్వాలన్నారు.అంగన్?వాడీ అంటే కేవ లం పిల్లలకు అన్నం పెట్టడం మాత్రమే కాదని,బాలికల విద్యను,వారి భవిష్య త్తును ప్రోత్సహించాలని కలెక్టర్ పిలు పునిచ్చారు.ప్రతి అంగన్?వాడీ కేంద్రంలో ఖాళీ ఉన్న కొద్దిపాటి స్థలంలోనైనా ఖ చ్చితంగా మునగ చెట్లు, ఆకుకూరలు పెంచాలని కలెక్టర్ ఐసిడిఎస్ పీడీ ని ఆ దేశించారు.సచివాలయాల్లోని మహిళా పోలీసులు 11 నుండి 18 ఏళ్ల లోపు బాలికల వివరాలతో కూడిన రిజిస్టర్?ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.ఏ దైనా అమ్మాయి కనిపించకపోయినా లే దా వివాహ ప్రతిపాదనలు వస్తున్నట్లు తెలిసినా వెంటనే స్పందించాలన్నారు. ఐవి ఆర్ ఎస్ కి సంబంధించి గర్భిణీల కు నెలవారీ ఇచ్చే టేక్ హోమ్ రేషన్ లో పిల్లలకు అందించే ఆహారంలో ప్రజల నుండి సానుకూల స్పందన ఎక్కువ శా తం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతి అంగన్?వాడీ కేంద్రం ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి,అందులో రోజూ పెట్టే భోజనం,గుడ్లు,పాలు మరి యు గర్భిణీలకు ఇచ్చే రేషన్ ఫోటోలను షేర్ చేయాలన్నారు.కార్యక్రమంలో ఐసి డిఎస్ పిడి విజయ,అంగన్వాడీ సిడిపి ఓ లలితమ్మ మద్దమ్మ సూపర్వైజర్ లు, వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు

# మొదటి రోజు 36 వార్డులకు 5 నామినేషన్ లే

**-మొదటి సెట్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు, బిజెపి, బీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థి ఒకరు..**

**గట్టి బందోబస్తు నిర్వహించిన ఆర్మూర్ పోలీస్ శాఖ..**

**-పిప్పిరి వెళ్లేవారికి రోడ్డు డైవర్షన్..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ ల కేంద్రంలో మొదటిరోజు బుధవారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. పట్టణంలోని 3వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి మోత్కూరి విజయ లింగాగౌడ్, మూడవ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున రాచర్ల గౌరీ, రెండవ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నాగేంద్ర, తొమ్మిదవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఆకుల రాము, 33వ వార్డు నుండి బిజెపి తరఫున షికారి పద్మ రిటర్నింగ్ అధికారికి మొదటి సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారులు నామినేషన్లు స్వీకరించారు. బాలికల కళాశాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ల కేంద్రాన్ని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి అంకిత్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థితోపాటు ఇద్దరినీ మాత్రమే లోనికి పోలీసులు అనుమతించారు. సీఐ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై అప్పారావు గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కేంద్రం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి లోపలికి ఇతరులను అనుమతించలేదు. మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షించారు.

**సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ రోడ్డు డైవర్షన్**

ఆర్మూర్ పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రక్కనగల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసినందున గురు, శుక్రవారాలలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం గుండా రాకపోకలను నిషేధిస్తున్నట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఆర్మూర్ పంత్ రోడ్డు నుంచి అంగడి బజార్ మీదుగా పిప్రికి వెళ్లాలని ఆయన సూచించారు. పిప్రికి వెళ్లేవారు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం రోడ్డు మూసి వేస్తున్నందున అంగడి బజార్ మీదుగా పిప్రి, మంథనికి వెళ్లాలన్నారు. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులు కేంద్రంలో అభ్యర్థితో పాటు ఇద్దరు మాత్రమే రావాలని చెప్పారు. అభ్యర్థులతో వచ్చిన వారు నిబంధనల ప్రకారం 100 మీటర్ల దూరంలో ఉండాలని ఎస్ హెచ్ ఓ సూచించారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 85 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 85 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించే విధంగా లక్ష్యం పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యార్థులకు తెలిపారు. బుధవారం కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో తాగునీరు ఏ విధంగా ఉన్నాయి, టాయిలెట్లు శుభ్రంగా ఉంటున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువు బాగుందని, ముఖ్యంగా చేతిరాత చాలా బాగుందని కలెక్టర్ విద్యార్థులను మెచ్చుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్తున్న పాఠాలు, మ్యాథ్స్ అర్థమవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.. పాఠశాలలో ముందురోజు నిర్వహించిన సోషల్ స్టడీస్ యూనిట్ పరీక్ష గురించి కలెక్టర్ ప్రస్తావిస్తూ సోషల్ పరీక్షలో 20 కి 20 మార్కులు ముగ్గురికి రాగా, 10 లోపు మార్కులు వచ్చిన విద్యార్థులను పిలిచి బాగా చదవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థుల కోసం ప్రతి రోజు ఉదయం 7:30 గంటల నుండి ప్రత్యేక తరగతులు (రెమెడియల్ క్లాసెస్) నిర్వహించాలని కలెక్టర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. 8వ తరగతి నుండి డిగ్రీ వరకు కష్టపడి బాగా చదివి ఉద్యోగాలు సంపాదించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.. బాల్య వివాహాలు నేరమని కలెక్టర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి ఈ ఓ సుధాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రసున్న , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ వరకు కష్టపడి బాగా చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులందరూ డిగ్రీ వరకు కష్టపడి బాగా చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం పత్తికొండ మండల కేంద్రంలోని బిసి సంక్షేమ బాలికల వసతిగృహం ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం ఏమి పెట్టారని , భోజనం ఏ విధంగా ఉందని, టాయిలెట్ సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయని, కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. సమయము వృథా చేయకుండా 8 వ తరగతి నుండి డిగ్రీ వరకు కష్టపడి బాగా చదివి జీవితంలో మంచి ఉద్యోగం సాధించి స్థిరపడాలని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు.. వసతి గృహాల్లో చదువుకొని చాలా మంది గొప్ప గొప్ప స్థాయిలో స్థిరపడ్డారని, వారిని ఇన్స్పిరేషన్ గా తీసుకొని కష్టపడి చదువుకోవాలన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ఎట్టి పరిస్థితుల్లో చదువు విడవకూడదన్నారు. వసతి గృహంలోని వంట గదిని పరిశీలిస్తూ సాంబార్ ను రుచి చేస్తూ రుచి బాగుందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కాంపౌండ్ వాల్ ప్యాచ్ వర్క్ లు చేయించాలని వసతి గృహం అధికారులు, బాలికలు కోరగా 10 రోజుల్లో కాంపౌండ్ వాల్ ప్యాచ్ వర్క్ లు చేయిస్తానని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్లు వసతి గృహ విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

**మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులను వార్డెన్లు, సిబ్బంది తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సూచించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వసతులు, పరిశుభ్రత, భోజన నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆ నిధులు సద్వినియోగం కావాలంటే మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థుల సంఖ్య, వారి విద్యాభ్యాసం, వసతులపై హాస్టల్ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి పాఠశాలకు హాజరుకావాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో వసతి గృహ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రమించి, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## డోన్ నియోజకవర్గ శాంతిభాద్రత, రక్షణ పై జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే కోట్ల చర్చ



**డోన్ ప్రతినిధి, గణేష్ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షీరోన్ గారు గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో మరియు డోన్ నియోజకవర్గం శాంతిభద్రతల పరిస్థితి, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మత్తు పదార్థాల నియంత్రణ చర్యలు, అలాగే పోలీస్--ప్రజల మధ్య సమన్వయం వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది.ఎస్పీ జిల్లాలో అమలవుతున్న పోలీస్ శాఖ కార్యక్రమాలు, ప్రజల రక్షణకు చేపడుతున్న చర్యల గురించి వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఎస్పీ హామీ ఇచ్చారు. జిల్లా మరియు డోన్ నియోజకవర్గ పోలీస్ శాఖ సమర్థవంతమైన పనితీరును ప్రశంసిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తున్న పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

## ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకే విధులు నిర్వహిస్తాం వీఆర్వోలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐదుగు కృష్ణ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర జిల్లా నాయకుల నిర్ణయం మేరకు గ్రామ రెవెన్యూ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ రెవెన్యూ అధికారులు పలు సమస్యలపై తమ డిమాండ్లు తెలియజేస్తూ వర్క్ టు రూల్ పని వేళలు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే విధులు నిర్వహిస్తామని తమ సమస్యలను తెలియజేస్తూ బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండల తాసిల్దారు వెంకటేశ్వరరావుకు గ్రామ రెవెన్యూ అధికారులు వీఆర్వోలు వినతి పత్రాన్ని అందజేశారు

## రాచపల్లి శ్రీ అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్న కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ తల్లి రత్నకుమారి



**ప్రత్తిపాడు, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలోని శ్రీ అపీత కుచాంబ సమేత శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారి దేవస్థానానికి కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాతృమూర్తి తంగెళ్ల రత్నకుమారి కుటుంబ సభ్యులతో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి జనసేన పార్టీ ప్రత్తిపాడు మండల అధ్యక్షులు రామకుర్తి కామేష్ ఘన స్వాగతం పలికారు.రామకుర్తి కామేష్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారుద

## నందికొట్కూరు పట్టణంలో ఐ.కేర్.డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవం కార్యక్రమం

**ముఖ్య అతిథిగా... లాయర్.జాకీర్ హుస్సేన్,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ నందికొట్కూరు.**



**నందికొట్కూరు జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణం లోని ఐ.కేర్.డెంటల్ క్లినిక్ లో డెంటల్ డిజిటల్ ఇంట్రా ఓరల్ ను నందికొట్కూరు పట్టణ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ లాయర్.జాకిర్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఒక మంచి ఉద్దేశంతో ఈ కేర్ సెంటర్ ను ప్రారంభించామని అన్నారు. అనంతరం ఆర్.ఎం.పి డాక్టర్స్ కు ఐ.కేర్.డెంటల్ క్లినిక్ తరుపున డెంటల్ హెల్త్ కార్డ్స్ ను ఐ.కేర్.డెంటల్ క్లినిక్ డాక్టర్. హరిప్రసాద్ తో కలిసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో నంద్యాల జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.డి. జమీల్,పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్.మీనాక్షి దేవి,కౌన్సిలర్స్ శాలి బాషా, అబ్దుల్లా,ఆర్ట్ శ్రీను,పట్టణ టీడీపీ కార్యదర్శి గోవర్ధన గిరి,వార్డ్ ఇంచార్జెస్ శ్రీకాంతగౌడ్, వడ్డే,శ్రీనివాసులు,లింగమయ్య, టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## సేవా పురస్కారం అందుకున్న ఎమ్మార్వో సూర్యప్రభకు వీఆర్వోలు ఘన సన్మానం



**ప్రత్తిపాడు, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కాకినాడలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మరియు ఇతర ఉన్నతాధికారులు చేతుల మీదుగా ప్రజా సేవలో విశిష్ట ప్రతిభ చూపినందుకు సేవా పురస్కారాలు,ప్రశంస పత్రాలు అందుకున్న ప్రత్తిపాడు ఎమ్మార్వో ఎం సూర్యప్రభ,టైపిస్ట్ ప్రసన్నలను ఆర్ఐ గోపాలకృష్ణ,మండల వీఆర్వోల సంఘ అధ్యక్షుడు ఈపి రాజేష్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన వీఆర్వోలు,మండల రెవెన్యూ సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ ఎమ్మార్వో ఎం సూర్యప్రభ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో పారదర్శకమైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో,ప్రభుత్వ పథకాల అమలులో ఎమ్మార్వో సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఆమె సేవా పురస్కారం అందుకోవడం ఎమ్మార్వో కార్యాలయానికి గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎమ్మార్వో ఎం సూర్యప్రభకు,టైపిస్టు ప్రసన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

**ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు,ఏవో జోకా అమృత**




**ప్రత్తిపాడు, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని ప్రత్తిపాడు ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు చెప్పారు.స్థానిక మండల మహిళల సమాఖ్య కార్యాలయంలో వ్యవసాయ శాఖాధికారిణి అమృత,ఏపిఎం జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వ్యవసాయ అనుబంధ సంస్థల తదితర వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలకు పురుగులు ముందు వాడకాన్ని తగ్గించి,సేంద్రియ ఎరువులను వాడాలని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం చేసి మంచి వ్యవసాయ ఉత్పత్తులను ప్రజలకు అందించాలని కోరారు.అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలు భూగర్భ జలాలను కలుషితం చేస్తాయనీ మరియు నేల సారాన్ని తగ్గిస్తాయన్నారు.అలాగే సముద్రాల్లో చేరిన ప్లాస్టిక్ జలచరాలకు ముప్పు కలిగిస్తోందన్నారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల అధికారి నికేష్ వర్మ,జిల్లా మార్కెటింగ్ టీం మూరా చిన్నబాబు,మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ శ్రీదేవి,కార్యదర్శి వెంకటలక్ష్మి, సీసీలు వెంకట్,ప్రసాద్,నాగేశ్వరరావు,వివో ఓబీలు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలి

డిడిసి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్యాధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కలెక్టరేట్లోని తమ ఛాంబర్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద వైద్యాధికారులతో డిడిసి(జిల్లా డిసిప్లైనరీ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. అలా చేయని యెడల పదింతల వరకు అపరాధ రుసు విధించడం తోపాటు ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇందులో ముఖ్యంగా కన్సల్టేషన్ చార్జీలు, ఇన్వెస్టిగేషన్ కు, ఎమర్జెన్సీ సేవలు పూర్తి ఉచితంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయానంద, శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మహాలక్ష్మి, కెవిఎస్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత, సమయపాలన తప్పనిసరి

ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్

అన్న క్యాంటీన్?లో టోకెన్ తీసుకొని భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటిస్తూ, నిర్ణీత సమయానికి భోజన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న అన్న క్యాంటీన్?ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, భోజనశాల, ఆహార తయారీ విధానం, పరిశుభ్రత నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లు పేదలు, కార్మికులు, దినసరి వేతనదారులకు ఉద్దేశించిన సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ క్యాంటీన్లలో ఉదయం అల్పాహారంగా ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్ లను కేవలం రూ.5 లకే అందించడంతో పాటు, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనంగా అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి తప్పనిసరిగా అందించాలన్నారు. అన్న క్యాంటీన్లను నిత్యం శుభ్రపరుస్తూ, పరిశుభ్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భోజనం చేసిన వెంటనే ప్లేట్లు, గ్లాసులు తదితర పాత్రలను శుభ్రపరచడంతో పాటు, వంటగది పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా అన్న క్యాంటీన్?లో టోకెన్ తీసుకొని భోజనం చేసి, భోజన నాణ్యత, రుచి, సమయపాలనపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆహార పట్టికలు, రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించి, లోపాలు లేకుండా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల



**గుండాల జనవరి 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని సర్వేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన గ్రామంలో విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా సర్వేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను ప్రారంభించి, గ్రామాన్ని వెలుగుల్లో ముంచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్?ను ప్రారంభించారు. అనంతరం మహిళల సాధికారతకు తోడ్పడేలా మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహిళలు స్వయం ఆధారంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తదుపరి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్ బీర్ల



**జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు విస్తృత పర్యటన చేపట్టారు.అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను ప్రారంభించి గ్రామాన్ని వెలుగుల్లో ముంచారు. అలాగే గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్?ను ప్రారంభించారు. అనంతరం మహిళల సాధికారతకు తోడ్పడేలా మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహిళలు స్వయం ఆధారంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తదుపరి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని బీర్ల అయిలయ్య గారు తెలిపారు.కొరటికల్ గ్రామంలో విద్యుత్ సబ్?స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గౌడ్ సంఘం భవనాన్ని ప్రారంభించారు. అలాగే పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఉప్పల్ పహడ్ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్?తో పాటు అంగన్వాడి భవన నిర్మాణాలకు భూమి పూజ చేసి శంకుస్థాపనలు నిర్వహించారు. టి రేపాక గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి....




**ఆలేరు జనవరి 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, సీనియర్ నాయకులు బీర్ల శంకర్ లు ప్రజలను కోరారు. బుధవారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు అభ్యర్థులను ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల కష్టసుఖాలలో భాగస్వాములు అవుతున్న వారినే పార్టీ అభ్యర్థులుగా ప్రకటించామని చెప్పారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని అన్ని కౌన్సిలర్ స్థానాలలో పార్టీ అభ్యర్థులను గెలిపించి, పట్టణ అభివృద్ధి కోసం ప్రజల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో పాటు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# శేరిలింగంపల్లి 106 డివిజనులో బిజెపి గెలుపు ఖాయమంటున్న డివిజన్ ప్రజలు



బి ఆర్ ఎస్. కాంగ్రెస్ పార్టీలకు కార్యకర్తలు కరువు...

శేరిలింగంపల్లిలో బిజెపి కంచుకోట...

**శేరిలింగంపల్లి జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కార్పొరేటర్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ డివిజన్ ప్రజలు బీజేపీ పార్టీకే పట్టం కట్టనున్నట్లు పబ్లిక్ టాక్ వినిపిస్తుంది. కాంగ్రెస్. బి ఆర్ ఎస్ పార్టీలకు కార్యకర్తలే కరువయ్యారని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ ఆశయాలను సిద్ధాంతాలను జీర్ణించుకోలేని కార్యకర్తలు ఇతర పార్టీలకు గోడదుంకుడు మార్గము చూస్తున్నట్లు సమాచారం. ఒకపక్క చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. మరోవైపు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 40 సంవత్సరాల నుండి పెద్దదిక్కుల నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడిన అప్పటి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్. ఆయన తనయుడు రవికుమార్ యాదవ్ అహర్నిశలు ప్రజల పక్షాన నిలిచి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపీ స్థానంలో గెలిపించడంలో కంకణం కట్టుకున్నారు. ఒకపక్క అధికార పార్టీ. మరోపక్క బి ఆర్ ఎస్ పార్టీలను మూడు చెరువుల నీళ్లు తాపించి నేనంటే నేను అన్నవాళ్ళకు మొక్కుతాడు వేయడంతో ఎక్కడి వాళ్ళు అక్కడే సద్దుమణిగారు. ముఖ్యంగా పాపి రెడ్డి కాలనీ. రాజీవ్ గృహ కల్పలో దీటైన మహిళ బిజెపి మహిళా మోర్చా నాయకులు ఉండడంతో పార్టీ ముందంజలో దూసుకుపోతుంది. ఇందులో ప్రధాన పాత్ర షిండే మీనా. బీజేపీ సీనియర్ నాయకులు ఎం.రమేష్. బిజెపి కాంటెస్ట్ డ్ కార్పొరేటర్ కంచర్ల ఎల్లేష్ అన్ని కార్యక్రమాలలో నిర్విఘ్నంగా పనిచేయడంలో పార్టీ దూసుకుపోతుంది. మరో ప్రక్క బిజెపి నాయకుడు నరసింహ. రాజు మరో ముగ్గురు మహిళలు ప్రతి కార్యక్రమంలో హాజరు కావడంతో బిజెపి సీనియర్ నాయకుడు మారబోయిన రవికుమార్ యాదవ్ తనకంటూ కార్యకర్తలే ముఖ్యమని అందర్నీ ఒకే మార్గంలో నడిపించడంతో పార్టీలో బలమైన సత్తా ఏర్పడిందని స్థానిక ప్రజలు స్పష్టం చేస్తున్నారు.



ముఖ్యంగా ఇందులో చిన్న స్థాయి కార్యకర్తలకు ఒక మంచి పేరు సంపాదించుకున్నారని ప్రతి ఇంటింటికి వెళ్లి బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని కోరడంలో కూడా అనుభవం కలిగిన మహిళలు నాయకులు ఉన్నారని పబ్లిక్ టాక్. కార్పొరేటర్ ఎన్నికలలో కంచర్ల ఎల్లేష్ ను గెలిపించడానికి ఇప్పటినుండే బిజెపి ప్రతి కార్యకర్త నోట ఇదే మాట వినిపిస్తుంది. ప్రతిపక్ష పార్టీలను నొక్కి పట్టి బిజెపి కార్పొరేటర్ అభ్యర్థిని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. ఈ నోట ఆ మాట ఇతర డివిజన్లో కూడా ఎల్లేష్ పేరు వినిపించడంతో కొద్దిపాటి సత్తువ కలిగించినట్లు బిజెపికి బలం పంచుకుంటుంది. చేస్తేనే ప్రతిపక్ష పార్టీలను మట్టిగరిపించే అవకాశం లభిస్తుందని అలాంటప్పుడే హోటల్ రేపు కార్యకర్తలకు న్యాయం చేయడానికి అర్హత ఉంటుందని పబ్లిక్ టాక్. వారం రోజుల్లో నిర్వహించే కార్పోరేటర్ ఎన్నికల సర్వేలో అన్ని వివరాలను బట్టబయలు చేయబోతుంది. అలాగే ఓటర్ నాడీ ఎక్కడుందో తెలుసుకొని ప్రజలకు రిజల్ట్ చెప్పబోతోంది. ఏది ఏమైనా అవగాహన లేని కార్పోరేటర్లతో 10 సంవత్సరాలపాటు డివిజన్ మొత్తం కుక్కలు చింపిన విస్తరాకుల తయారైందని ప్రజల నుండి మాటలు వినిపిస్తున్నాయి. దీనిపై విసికెత్తిన ప్రజలు బిజెపికి ఓటు వేయడానికి సిద్ధమవుతున్నారు.

## సాల్విడ్ లో చెంచుల కాలనీలో 12 బోర్లకు భూమిపూజ



**కులకచ్చర్ల.జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామంలో చెంచుల కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారంగా పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి కీలక ముందడుగు వేశారు. సయోధ్య స్వచ్ఛంద సంస్థ అనుసంధానంతో స్థానిక నాయకులతో కలిసి 12 బోర్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెంచు కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటి నుంచే చెంచుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. భూములు, నివాసాలు కల్పించడంతో పాటు విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.చెంచుల జీవన స్థితిగతులు మెరుగుపడేలా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, చెంచు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తొలిరోజు నాలుగు మున్సిపల్ నామినేషన్లు...!

**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మున్సిపాలిటీ జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్స్ స్వీకరణలో భాగంగా ఈ రోజు మొత్తం ముగ్గురు అభ్యర్ధులు 4 నామినేషన్స్ వేయడం జరిగింది. 1వ వార్డుకు 1 స్వతంత్ర అభ్యర్ధిగా, 2వ వార్డుకు 1 స్వతంత్ర అభ్యర్ధిగా మరియు 4వ వార్డుకు ఒక అభ్యర్ధి 2 నామినేషన్స్ వేయడం జరిగింది..అందులో 1 నామినేషన్ కాంగ్రెస్ పార్టీ నుండి 2వ నామినేషన్ జనసేన పార్టీ నుండి వేయడం జరిగింది..

## నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు



**బెల్లంపల్లి జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఆధ్వర్యంలో బుధవారం 23వ వార్డు నుండి మాజీ ఎమ్మెల్యే దాసరి నరసయ్య,ఆయన కుటుంబ సభ్యులు దాసరి అరుణసుందరి,నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులే పార్టీలో చేరడం జరిగింది.వారిని జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్,జిల్లా ఎన్నికల ఇంచార్జ్ కన్నెబోయిన ఓదెలు, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,పట్టణ ఎన్నికల ఇంచార్జ్ రావుల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో 18.వ వార్డు నుండి రచ్చ స్వప్న,రచ్చ చక్రి కీ 34వ వార్డ్ నుండి కొక్కుల రామ్మూర్తి లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యాల ఏమాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి,దుర్గం అశోక్ ఎన్నికల కన్వీనర్,బుల్లెట్ల కేశవరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి,కుని రాజుల అరవింద్ జిల్లా ఉపాధ్యక్షులు,పట్టి వెంకటకృష్ణ జిల్లా కౌన్సిల్ సభ్యులు, శనివారపు శ్రావణ్ సోషల్ మీడియా కన్వీనర్,తోటపల్లి ఓం సాయి,ఏర్రోజు శ్రీనివాస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బక్కయ్య గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీర్ల



**గుండాల జనవరి 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యమాగని బక్కయ్య గౌడ్ మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య బుధవారం నాడు హుటాహుటిన బక్కయ్య గౌడ్ నివాసానికి వెళ్లి, ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కింద పడటంతో బక్కయ్య గౌడ్ మరణించడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బీర్ల ఫౌండేషన్ సహకారంతో మృతుని కుటుంబానికి రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా అందే అన్ని సంక్షేమ పథకాలను మృతుని కుటుంబానికి అందేలా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్







**గుండాల జనవరి 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చేపట్టిన విద్యుత్ సబ్?స్టేషన్ నిర్మాణ పనులకు బుధవారం నాడు ప్రభుత్వ విప్?, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో విద్యుత్ మౌలిక సదుపాయాలు కీలకమని అన్నారు, సబ్?స్టేషన్ ఏర్పాటు ద్వారా రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు....

## నూతన ఎస్సైగా లింగారెడ్డి



**రాజపేట జనవరి 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట నూతన ఎస్సైగా వై లింగారెడ్డి బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు...

## వనం నుండి జనంలోకి సార్లమ్మ.....

నేడు సమ్మక్క గద్దపైకి రాక...



**రాజపేట జనవరి 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చిన్న మేడారం జాతర రెండో రోజు బుధవారం నాడు సార్లమ్మ సాంప్రదాయంగా వనం నుండి జనంలోకి వచ్చింది. డప్పు చెప్పుల మధ్య, శివశక్తుల పూనకాలతో అమ్మవారిని గద్ద పైకి తీసుకువచ్చారు. సమ్మక్క కూతురైన సార్లమ్మను కుర్రారం శివారులోని ఏదుల గుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎంత భక్తిశ్రద్ధలతో గద్దె పైకి తీసుకువచ్చారు. భక్తులు వనదేవతలకు పసుపు కుంకుమ, గాజులు, ఓడిబిఉయ్యాలు, బంగారం సమర్పించుకొని చల్లగా ఉండేలా దీవించాలని తల్లులను వేడుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్న మేడారం ప్రాంగణం వద్ద ప్రత్యేక దుకాణాలలో భక్తుల సందడి నెలకొంది. చల్లూరు జాతరలో సార్లమ్మ సాంప్రదాయంగా గద్దె పైకి వచ్చింది. సర్పంచ్ భీమ గాని రూప బాల నరసయ్య, సర్పంచ్ బొంత సుధాకర్, వార్డు సభ్యులు, నిర్వాహకులు, భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## ఎన్నికల సన్నాహాక సమావేశంలో : మంత్రి, ఎమ్మెల్యే, డిసిసి ప్రెసిడెంట్...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం లో ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు, ప్రభుత్వ విప్,నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డితో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు(డిసిసి)పున్న కైలాష్ నేత..ఈ కార్యక్రమంలో వారితోపాటు పలు నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## మదర్ డైరీ నూతన చైర్మన్గా గుడిపాటి మరోసారి ఎన్నిక



**ఆలేరు జనవరి 28. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం మదర్ డైరీ చైర్మన్గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి మరో మారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం నాడు హైదరాబాదులోని హయత్ నగర్ లో గల మదర్ డైరీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో 15 మంది డైరెక్టర్లు పాల్గొనగా గుడిపాటి మధుసూదన్ రెడ్డిని మిగతా 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో చైర్మన్, డైరెక్టర్ పదవులకు రాజీనామా చేసిన మందడి ప్రభాకర్ రెడ్డి చైర్మన్ పదవి రాజీనామాను ఆమోదించగా, డైరెక్టర్ గా కొనసాగించాలని సమావేశం తీర్మానం చేసింది. ఎన్ డి డిపి కి అప్పగించాలని, త్వరలోనే పాడి రైతులకు ఒక బిల్లు అందజేయాలని ఈ సందర్భంగా సమావేశం తీర్మానం చేసింది. ఎండి కృష్ణ రామ్ రాజీనామాను ఆమోదించగా తాత్కాలిక అకౌంట్ సెక్షన్కు చెందిన గఫూర్ ను తాత్కాలిక ఎండిగా నియమించారు. విశ్రాంత ఉద్యోగి సుబ్రహ్మణ్యం సలహాదారునిగా నియమించింది. 100 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు బయలుదేరినట్లు గుప్తా జితేందర్ రెడ్డి వ్యవహారం ఉందని మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. మదర్ డైరీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులను, చైర్మన్లను తప్పుదోవ పట్టించే దిశగా సంతకాల సేకరణ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గుత్త జితేందర్ రెడ్డి హయాంలోనే మదర్ డైరీ నష్టాల బాట పట్టిందని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. విజయ డైరీ ని బలోపేతం చేసే దిశగా మదర్ డైరీ మూతపడే విధంగా గుర్త జితేందర్ రెడ్డి వ్యవహరించినట్లు ఆయన ఆరోపణల సంధించారు. ఎన్డి డీపీకి మదర్ తెరిని అప్పగిస్తే రైతుల కష్టాలు పోతాయని గుత్త జితేందర్ రెడ్డి అనుకుంటున్నారని అన్నారు. యాక్సిస్ బ్యాంకుకు తప్పుడు లెక్కలు చూపించి, బాల బాటలో మదర్ డైరీ ఉందని తెలిపి, నష్టాలలో ఉందని ప్రచారం చేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పాడి రైతుల శ్రేయస్ కోసం పూర్తిస్థాయిలో పాలకవర్గం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మదర్ డైరీ కష్టాలను తొలగించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో తనను చైర్మన్గా ఎన్నుకున్న డైరెక్టర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పాడి రైతుల శ్రేయస్సు కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత ఎంఇఓ పి ఆంజనేయులు కి చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యుల సన్మానం



**యర్రగొండపాలెం జనవరి 28 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 27వ తేదీన మార్కాపురం జిల్లాలోని 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంఈఓ అవార్డును అందుకున్న పెద్దిటి ఆంజనేయులు, సిఆర్ఎంటి తూమాటి కోటేశ్వరరావు లను అభినందిస్తూ వారిద్దరినీ బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటంలో కృషిచేస్తున్న ఎంఈఓకు ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య జ్యోతి సభ్యులు వి,కోటేశ్వర్లు, టి. వీరాచారి, ఏ. నాగయ్య, అన్నం రాజు మురళి కృష్ణ, సిహెచ్. మల్లికార్జున, మల్లిపెద్ది రవీంద్రబాబు , పబ్బిశెట్టి రవి, బాబుల్ నాయక్ , కే.పిచ్చయ్య, షేక్ మహబూబ్ బాష, షేక్ ఇమ్రాన్, దమామ్ శ్రీను, జ్యోతి ప్రసాదరావు లు పాల్గొన్నారు.